పేజిలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 147 | గురువారం 12-3-2026 | పేజీలు 12 | వెల 5/-

# ప్రతి జిల్లాకూ రింగు రోడ్డు

**వాటిని హైవేలకు అనుసంధానించాలి.. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయండి**

**ప్రభుత్వ శాఖలు ఇకపై ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే కొనుగోలు చేయాలి**

**రోడ్ సెక్టార్ పాలసీ-2047కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి: సీఎం**



**హైదరాబాద్, మార్చి 11 మీడియా టుడే**

రాష్ట్రంలోని ప్రతీ ప్రధాన జిల్లా కేంద్రానికి ఒక రింగు రోడ్డు నిర్మాణం, వాటిని దగ్గర్లోని హైవేలకు అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి, పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భారీ వాహనాలు జిల్లా కేంద్రాల్లోకి వెళ్లకుండా చూడడంతో పాటు సరుకు రవాణా వాహనాలు వేగంగా గమ్యం చేరేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని చెప్పారు. బుధవారం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి సీఎం రేవంత్ ఆ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఆయా జిల్లా కేంద్రాల నుంచి రింగు రోడ్లకు అనుసంధానించేలా రేడియల్ రోడ్లు నిర్మించాలన్నారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కోసం రూపొందించిన 'రోడ్ సెక్టార్ పాలసీ-2047'కి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే నుంచి నాగార్జున సాగర్ చేరేందుకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాలకు నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌ను 'ట్రాఫిక్ ఫ్రీ సిటీ'గా మార్చేందుకు కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీల నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని, కొత్తవాటికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా బోధనాస్పత్రులు, పెద్ద ఆస్పత్రుల నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కాలుష్య రహిత రవాణాయే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇకపై ప్రభుత్వంలోని ఏ శాఖైనా తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలనే కొనాలని స్పష్టం చేశారు. 'క్యూర్' పరిధిలో ప్రభుత్వ శాఖలు అద్దెకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉండాలన్నారు. రవాణా శాఖలో మాన్యువల్ పద్ధతులకు స్వస్తి చెప్పాలని, కార్యకలాపాలన్నీ ఆన్‌లైన్‌లోనే జరగాలని ఆదేశించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను లోతుగా పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా నిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు ఆర్ అండ్ బీ శాఖకు అనుబంధంగా ఉన్న రోడ్ల అభివృద్ధి సంస్థ (ఆర్‌డీసీ)ను బలోపేతం చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఆర్ అండ్ బీ పరిధిలోని భూముల ద్వారా బాండ్ల రూపంలో నిధులు సేకరించి, వాటిని రోడ్ల అభివృద్ధికి వెచ్చించాలని భావిస్తోంది. రాష్ట్రంలో ఇంధనం విక్రయాల ద్వారా వస్తున్న సెస్సులో 2 శాతాన్ని ఆర్‌డీసీకి బదిలీ చేయాలనే ఆలోచన చేస్తోంది. దీని ద్వారా ఆర్‌డీసీకి నెలకు సుమారు రూ.400 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉంటుందనే అంచనాలున్నాయి. విజన్-2047 డాక్యుమెంట్‌లోని 'రోడ్ సెక్టార్ పాలసీ' అమలుకు ఆర్ అండ్ బీ నియమించిన కన్సల్టెన్సీ ప్రాథమిక నివేదిక సమర్పించింది. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షలో నివేదికలోని అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఆర్ అండ్ బీ భూములను ఆర్‌డీసీకి బదలాయించి, వాటిని తనఖాపెట్టడం/బాండ్లు సేకరించడం ద్వారా నిధులు సమకూర్చి రోడ్ల నిర్మాణానికి వెచ్చించనున్నారు. ప్రస్తుతం ఆ శాఖ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా కలిపి దాదాపు 400 ఎకరాల వరకు భూములు ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో తేలింది. వీటిలో హైదరాబాద్ పరిధిలో 128 ఎకరాలు, నిజామాబాద్‌లో రైల్వే స్టేషన్ పక్కన 10 ఎకరాలు, వరంగల్‌లో 14 ఎకరాలు సహా ఇతర జిల్లాల్లోనూ కొంతమేర భూములు ఉన్నాయి. వాటిని కార్పొరేషన్‌కు బదలాయించనున్నారు.

# ఇరాన్‌పై యుద్ధం త్వరలోముగుస్తుంది

**ఆ దేశంలో టార్గెట్ చేయడానికి ఇక ఏం లేదు**

**ఆరు వారాలనుకుంటే.. రెండు వారాల్లోపే సాధించాం.. మిగిలిన పని గంటలో ముగించగలం**

**నేను ఎప్పుడు అనుకుంటే.. అప్పుడు యుద్ధం ఆగిపోతుంది: అమెరికా అధ్యక్షుడు ట్రంప్**




**వాషింగ్టన్ మార్చి 11: మీడియా టుడే**

ఇరాన్‌పై యుద్ధం త్వరలోనే ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌లో లక్ష్యంగా చేసుకోవడానికి ఇక ఏమీ మిగల్లేదని చెప్పారు. అమెరికాకు చెందిన యాక్సియోస్‌కు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో, వైట్‌హౌజ్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై యుద్ధం బాగా సాగుతోందని, ఇరాన్ సైనిక సామర్థ్యానికి భారీ నష్టం కలిగిందని తెలిపారు. "నిజానికి యుద్ధం మేం అంచనా వేసుకున్నదానికంటే వేగంగా ముందుకు సాగుతోంది. ఆరు నెలలు పడుతుందనుకున్న అంచనాలను రెండు వారాల్లోపే సాధించాం. ఇరాన్ నౌకాదళం, గగనతల రక్షణ వ్యవస్థలు, క్షిపణులు, రాడార్లను నాశనం చేశాం. చాలా వరకు నాయకత్వం తుడిచిపెట్టుకుపోయింది. ఇంకా నాశనం చేయగలం. కానీ టార్గెట్ చేయడానికి ఇరాన్‌లో మిగిలినదేమీ లేదు. నేను ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ఈ యుద్ధం ముగిసిపోతుంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇక చమురు సంస్థలు హోర్ముజ్ జలసంధిని ఉపయోగించుకోవచ్చని.. ఇరాన్ మైన్‌షి?పలన్నీ ధ్వంసం చేశామని పేర్కొన్నారు. తాము కొన్ని మౌలిక సదుపాయాలు, ఇతర లక్ష్యాలను కావాలనే వదిలేశామని.. కావాలనుకుంటే వాటిని తాము కొన్ని గంటల్లోనే నాశనం చేయగలమని పేర్కొన్నారు. అదే జరిగితే వారు ఇరాన్‌ను ఎన్నటికీ పునర్నిర్మించుకోలేరని హెచ్చరించారు. చమురు ధరల పెరుగుదలతో అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకతతోపాటు అమెరికాలో త్వరలో చట్టసభలకు ఎన్నికలు ఉండటం, ఇటీవలి సర్వేల్లో యుద్ధం పట్ల చాలా మంది వ్యతిరేకతతో ఉన్నట్టు తేలడం వంటి అంశాల నేపథ్యంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గుతున్నట్టు కనిపిస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# దానం, కడియంలకూ క్లీన్‌చిట్

**అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేసిన స్పీకర్**

**ఇప్పటికే మరో 8 మంది ఎమ్మెల్యేలపై వచ్చిన పిటిషన్లు కూడా డిస్మిస్**





**హైదరాబాద్ మార్చి 11 మీడియా టుడే**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లనూ స్పీకర్ ప్రసాద్‌కుమార్ డిస్మిస్ చేశారు. దానంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి.. కడియంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై బుధవారం అసెంబ్లీలోని తన చాంబర్‌లో స్పీకర్ మరోసారి విచారణ చేపట్టారు. దానం, కడియం పార్టీ మారినట్లుగా పిటిషన్‌దారులు సరైన ఆధారాలు సమర్పించని నేపథ్యంలో వారి పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్లు ఆయన తీర్పును వెలువరించారు. వాస్తవానికి దానం, కడియంతో పాటుగా మరో 8 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరారని, వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఆ పార్టీ ఎమ్మెల్యేలు పిటిషన్లు దాఖలు చేశారు. ఇటు ఆయా పిటిషన్లపై త్వరగా విచారణ చేపట్టాలని స్పీకర్‌కు సూచించాలంటూ సుప్రీం కోర్టులోనూ పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు సూచన మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ప్రక్రియను స్పీకర్ చేపట్టారు. దానం, కడియం మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై తొలుత విచారణను పూర్తి చేశారు. వారు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని తేల్చిన స్పీకర్.. ఆయా పిటిషన్లను డిస్మిస్ చేశారు. దానం, కడియంలపై పిటిషన్లపై విచారణ ప్రక్రియను పూర్తిచేసేందుకు ఈనెల 12 వరకూ సుప్రీంకోర్టు గడువు విధించింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరిపై దాఖలైన పిటిషన్లపైనా విచారణ ప్రక్రియను పూర్తి చేసిన స్పీకర్.. ఆయా పిటిషన్లనూ తాజాగా డిస్మిస్ చేస్తూ తీర్పు వెలువరించారు. ఈ తీర్పుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అసెంబ్లీ వెబ్‌సైట్‌లో తీర్పు కాపీ పెట్టనున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి వెల్లడించారు.

# జనంలోకి వెళ్లాల్సిందే

**కలెక్టర్లు నెలలో 8 రోజులు క్షేత్రస్థాయికి తరలాలి: సీఎం**

**విభాగాధిపతులు, కార్యదర్శులు కూడా...**

**పర్యవేక్షణ కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు**

**నీరు, పాలు కలుషితమవుతుంటే ఏం చేస్తున్నారు?**

**ప్రజల ప్రాణాలంటే లెక్కలేనితనంగా ఉందా?**

**ఉదాసీనంగా ఉండేవారిపైకఠిన చర్యలు తప్పవు**

**వచ్చే మార్చి నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ**

**కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం**



**అమరావతి, మార్చి 11 మీడియా టుడే**

జిల్లా కలెక్టర్లు విధిగా క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నెలలో 8 రోజులు కచ్చితంగా ప్రజల వద్దకు వెళ్లాలని, గ్రామాలను సందర్శించాలని ఆదేశించారు. బుధవారం సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తాగే నీరు, పాలు కల్తీ అవుతుంటే ఏం చేస్తున్నారు? ఆయా శాఖలు ఏం పనిచేస్తున్నాయో చూసుకోనవసరం లేదా?' అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలంటే లెక్కలేనితనంగా ఉందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేవారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కలెక్టర్లు ప్రజల వద్దకు వెళ్లడం లేదని, గ్రామాల సందర్శన జరగడం లేదని 'కార్యాలయంలోనే కలెక్టర్లు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' బుధవారం కథనం ప్రచురించింది. కలెక్టర్ల సమావేశంలో ఇవే అంశాలను సీఎం ప్రధానంగా ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆన్‌లైన్ యుగంలో ఇంటర్నెట్, కంప్యూటర్ల ద్వారా ఇప్పుడు ఎక్కడున్నా పనిచేసే అవకాశం వచ్చిందని, కేవలం ఆఫీసులకే పరిమితం కావద్దని సీఎం హితబోధ చేశారు. గ్రామాల పర్యటనకు వెళ్లినప్పుడూ కంప్యూటర్, ల్యాప్‌ట్యా?పలతో పనిచేయవచ్చని తెలిపారు. "విభాగాధిపతులు నెలలో ఆరుసార్లు జిల్లాల పర్యటనలకు వెళ్లి, ప్రజలను కలవాలి. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలను కలిస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు ఏ మేరకు సాధిస్తున్నామో, సంక్షేమ పథకాల అమలు ఎలా ఉందో తెలుస్తుంది. కార్యదర్శులు, సీనియర్ కార్యదర్శులు నెలలో నాలుగు రోజులు కచ్చితంగా ప్రజల వద్దకు వెళ్లాలి. క్షేత్రస్థాయి పర్యటనలపై ప్రత్యేకంగా పోర్టల్‌ను ఏర్పాటుచేసి, అందులో వివరాలు అందుబాటులో ఉంచుతాం" అని పేర్కొన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సీఎస్ జి.సాయిప్రసాద్‌ను ఆదేశించారు. ఇకపై ప్రతి కలెక్టర్ల సమావేశంలోనూ ప్రత్యేకంగా సమీక్ష చేద్దామన్నారు. శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాలు, కాకినాడలో బాణసంచా పేలుడుతో సంభవించిన మరణాలపై సీఎం విచారం వ్యక్తం చేశారు. సరైన పర్యవేక్షణ ఉంటే ఈ పరిస్థితులు ఎందుకొస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపైనే ఉందని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా భారీగా బాణసంచా తయారు చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 'ఈ విషాద సంఘటనలు ఓ కేస్ స్టడీస్. ఏదో మిస్ అవుతున్నామని సంకేతాలు ఇచ్చాయి. మీరు క్షేత్రస్థాయికి వెళ్లకుండా పనిచేస్తే వాస్తవ పరిస్థితులు ఎలా తెలుస్తాయి? ఇకపై కలెక్టర్లు విధిగా గ్రామాలను సందర్శించాలి" అని సీఎం ఆదేశించారు.

# అయోధ్య రాముడి వంటగదికీగ్యాస్ సెగ

**గ్యాస్ కొరత వల్ల తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు 'రామ్ రసోయి' బయట నోటీసు**




**న్యూఢిల్లీ, మార్చి 11: మీడియా టుడే**

వంట గ్యాస్ కొరత తాలూకా సెగ.. అయోధ్య రాముడి వంటగది సహా దేశవ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల పాకశాలలను తాకింది. అయోధ్యలో కొలువై ఉన్న బాలరాముణ్ని దర్శించుకునేందుకు వచ్చే వేలాది మంది భక్తులు.. అక్కడ 'రామ్ రసోయి'లో పెట్టే ప్రసాదాన్ని భక్తితో ఆరగిస్తారు. రోజూ 10 వేల నుంచి 20 వేల మంది భక్తులకు అక్కడ ఉచిత భోజనం పెడతారు. కానీ.. ఎల్పీజీ కొరత కారణంగా తాత్కాలికంగా రామ్ రసోయిని మూసివేస్తున్నట్టు మంగళవారం మధ్యాహ్నం ఒక నోటీసు అతికించారు. అయితే.. దాన్ని పూర్తిగా మూసివేయలేదని, రోజూ ఉదయం పూట ప్రసాద వితరణ కొనసాగుతుందని, సాయంత్రం పూట మాత్రం మూసివేస్తామని నిర్వాహకులు తెలిపారు. బొగ్గు, కట్టెల వంటి సంప్రదాయ వనరులను ఉపయోగించి అయినా సరే, భక్తులకు రెండుపూటలా భోజనాలు పెట్టాలనే యోచనలో ఉన్నామని, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటివాటి వినియోగాన్నీ పరిశీలిస్తున్నామని 'రామ్ రసోయి' ఉన్న అవామా ఆలయ మేనేజర్ పంకజ్ కుమార్ తెలిపారు. అలాగే.. గ్యాస్ కొరత కారణంగా హనుమాన్ గఢీలో లడ్డూల తయారీని కూడా నిలిపివేశారు. ఇక.. కాశీ విశ్వనాథుడి గుడిలో ప్రసాదంగా పెట్టే భోజనంలో రెండు కూరలకు బదులు ఒకటే కూర పెడుతున్నారు. సేమ్యాతో చేసే పదార్థాలను మెనూలోంచి పూర్తిగా తొలగించారు. నిత్యం 35 వేల నుంచి 40 వేల మంది భక్తులకు భోజనం, 7 వేల మందికి అల్పాహారం పెట్టే షిర్డీలో ప్రస్తుతం 15 రోజులకు సరిపడ ఎల్పీజీ నిల్వ ఉన్నట్టు ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్నదానం, ప్రసాదాల తయారీకోసం అక్కడ రోజూ 2 టన్నుల గ్యాస్‌ను వినియోగిస్తారు. అత్యవసర వినియోగం నిమిత్తం 20 వేల కిలోల గ్యాస్‌ను రెండు ట్యాంకుల్లో నిల్వ చేస్తారు. షిర్డీలో వంటకు సౌరశక్తిని కూడా వినియోగిస్తారు. తద్వారా నిత్యం 200 కిలోల గ్యాస్‌ను ఆదా చేస్తారు. ఇక, కర్ణాటకలో.. మఠాల ఆధ్వర్యంలో నడిచే వేలాది దేవాలయాల్లో ఎల్పీజీ కొరత కారణంగా భోజనాలు, ప్రసాద వితరణలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

# పద్ధతి మారకపోతే కాంగ్రెస్‌తో పొత్తుకు 'గుడ్‌బై'

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**హైదరాబాద్, మార్చి 11 మీడియా టుడే**



కాంగ్రెస్ పార్టీ తన పద్ధతి మార్చుకోకపోతే.. ఆ పార్టీతో సాగుతున్న పొత్తును తెంచుకునేందుకు సిద్ధంగా ఉన్నమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సమితి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం తీరు సరిగ్గా లేదని, కాంగ్రెస్ మిత్రధర్మం పాటించట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్తగూడెం ఎపిసోడ్‌తో సీపీఐ- కాంగ్రెస్ మధ్య గ్యాప్ వచ్చిందని చెప్పారు. తమతో మిత్రధర్మం పాటించే విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తేల్చుకుంటామని చెప్పారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఒంటరిగా పోటీకి సిద్ధమవుతున్నామన్నారు. కాగా రైతుబంధుకు సంబంధించి ఇప్పటికే ఒక దఫా పెండింగ్‌లో ఉండగా, రెండవ దఫాకి కూడా సమయం మించిపోయిందన్నారు. ప్రభుత్వం అసలు రైతుబంధు వేస్తుందా.. వేయదా స్పష్టం చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# గాలిపల్లిలో జడ్పి హెచ్ ఎస్ "పదవ తరగతి "

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

### సింగిరెడ్డి తిరుపతి రెడ్డి




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 11:** ఇల్లంతకుంట మండలం గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ , తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు వ్రాసేందుకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, రబ్బర్, స్కెల్, తో పాటు పాఠశాలలోని కబడ్డీ , వాలీబాల్, క్రీడాకారులకు . జెర్సీ లను . గాలిపల్లి గ్రామనికి చెందిన కరీంనగర్ డైరి డీలర్ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి కుమారుడు అయిన సింగిరెడ్డి భరత్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి కష్టం తో కాకుండా ఇష్టం తో పరీక్షలు మంచిగా వ్రాసి మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా పరీక్ష సామాగ్రి ని అందించిన తిరుపతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈతరం యువజన సంఘం స్పోర్ట్స్ ఇంచార్జీ కేశవేణి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇష్టం తో పరీక్షలు వ్రాసి జిల్లా స్థాయి,మండలస్థాయి ఫస్ట్ క్లాస్ రావాలి , మన పాఠశాలలో విద్యను బోధించిన గురువులకు, తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు అలాగే పరీక్షలు అయిపోయిన తర్వాత 6,7,8,9, వ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు ఉంటాయని, క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సమ్మర్ జెర్సీలు ఇవ్వడం జరుగుతాది అన్నారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, ఉపాధ్యాయులు, అశోక్ , లింగంపేల్లి రమేష్, నాగరాజు,స్పోర్ట్స్ ఇంచార్జి కేశవేణి శ్రీనివాస్ యాదవ్, పి డి సాన బాబు, బట్టు శ్రీనివాస్, అర్కుటి సాయికృష్ణ , సింగిరెడ్డి ప్రణయ్ రెడ్డి, ఆర్కుటి తిరుపతి, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను తరలించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 11,మీడియా టుడే.**
ఖానాపూర్ మండలం మనుబోతులగడ్డ గ్రామ పరిధిలోని పెద్దమ్మగడ్డ రోడ్డుకు ఆనుకుని ఉన్న స్మశాన వాటిక కారణంగా గ్రామ ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గం పక్కనే స్మశాన వాటిక ఉండటంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు పిల్లలు అసౌకర్యానికి గురవుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో మనుబోతులగడ్డ గ్రామ ప్రజలు కలిసి ఖానాపూర్ మండలంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు స్థానిక ఎస్ఐలకు వినతి పత్రాలు అందజేశారు. ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటికను గ్రామానికి దూరంగా, అనుకూలమైన ప్రదేశానికి తరలించాలని అధికారులను కోరారు. అలాగే గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సౌకర్యాల దృష్ట్యా ఈ సమస్యను అధికారులు త్వరగా పరిష్కరించాలని కోరారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను గౌరవించి తగిన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మనుబోతులగడ్డ మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, మాజీ సర్పంచ్ వల్లపు సోమయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎస్.కె. కమాలుద్దీన్, టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తేజావత్ బాలు, మాజీ టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.కె.



నాగుల్ మీరా, బీజేపీ గ్రామ అధ్యక్షుడు ఆబోతు మహేందర్, శివరాత్రి వెంకన్న, వార్డ్ మెంబర్ ఆబోతు రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ మునుకుంట్ల యాకన్న, శివరాత్రి రమేష్, బోదాసు వెంకన్న, ఎస్.కె. మై పాషా, దున్నపోతుల ఎల్లస్వామి, బానోతు శ్రీను, వల్లెపు సాయిలు, బొంత కుమార్, కుంచం వెంకన్న, భూక్య హరి, ఓర్సు సంపత్, మర్రి మహేందర్, పోతుల రాకేష్, మర్రి మధు, ఎద్దు తరుణ్, అజ్మీర మహేష్, అజ్మీర గణేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ ప్రజల సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భూక్య జంపన్న ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు

### తాడ్వాయిలో 26వ విడత మెగా కంటి వైద్య శిబిరం - ప్రజల ప్రశంసలు



**ములుగు జిల్లా బ్యూరో మర్చి 11,మీడియా టుడే.**
తాడ్వాయి,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో తాడ్వాయి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం 26వ విడత ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి తాడ్వాయి మండలంతో పాటు పరిసర మారుమూల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా నిపుణులైన వైద్యుల బృందం ప్రజలకు కంటి సంబంధిత వివిధ పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు తగ్గడం, కంటి అలర్జీలు, ముత్యబిందు వంటి సమస్యలను గుర్తించి అవసరమైన వారికి ప్రత్యేక బస్సు ద్వారా హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కోసం పంపించారు. పేద మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందని స్థానికులు తెలిపారు.గ్రామాల్లో నివసించే ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భూక్య జంపన్న స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు ములుగు జిల్లా వ్యాప్తంగా మరియు పరిసర ప్రాంతాల్లో వరుసగా 26 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ఆయన సేవా భావానికి నిదర్శనంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఖరీదైన చికిత్సలు చేయించుకోలేని పరిస్థితుల్లో ఉచితంగా పరీక్షలు, మందులు అందించడం చాలా అవసరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి తాడ్వాయి గ్రామ సర్పంచ్ గంట ప్రవళిక--గున్ను సహకారం అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం నవీన్, మాజీ ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రరెడ్డి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్, యూత్ నాయకులు మనుకొండ నవీన్, చీమల శ్రవణ్ కుమార్, కొత్తూరి రోహిత్, గట్టు వంశీ, ఠాకూర్ సురేందర్, కళ్ళేబోయిన రాకేష్, గంట మనోజ్ రెడ్డి, కిట్టు గణేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ భూక్య జంపన్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

# ప్లాట్ ఫర్ సేల్ బోర్డులతో మోసం

**- పంచాయతీ ఫ్లెక్సీతో అలర్ట్గా వెంచర్ ముందు హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు.**

**అనుమతి లేని లేఅవుట్లలో ప్లాట్లు కొన్నావా నేరమే : సెక్రటరీ.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి11(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లపై పంచాయతీ అధికారులు స్పందించారు. ఇటీవల "ప్లాట్ ఫర్ సేల్ బోర్డులతో మోసం -- అక్రమ వెంచర్లు" అనే శీర్షికతో దినపత్రికల్లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు బుధవారం సంబంధిత వెంచర్ వద్ద హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లు పూర్తిగా అక్రమమని తెలిపారు. అలాంటి వెంచర్లలో ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చేసినా, విక్రయించినా లేదా నిర్మాణాలు చేపట్టినా పంచాయతీరాజ్ చట్టం--2018 ప్రకారం శిక్షార్హులు అవుతారని స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ అనుమతి లేని ఈ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇంటి నంబర్లు ఇవ్వడం సాధ్యం కాదని, హక్కు పత్రాలు కూడా ఉండవని




అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఇలాంటి ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణానికి కూడా అనుమతులు లభించవని హెచ్చరించారు.అమాయక ప్రజలు మాయమాటలకు లోనుకాకుండా ఉండేందుకు వెంచర్ ముందు ప్రత్యేకంగా హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో కూడా మెడికల్ నర్సింగ్ కాలేజీ పరిసరాల్లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం వేసిన వెంచర్లలో కూడా ప్రభుత్వ భూమి ఉందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలు మోసపోకుండా ఉండాలనే ఉద్దేశంతో పంచాయతీ అధికారులు ధైర్యంగా హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# జీవితం ఒక్కటే ఆదర్శవంతంగా జీవించాలి

- సూర్యాపేట ఎస్పీ.
- అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దు
- డిజిటల్ మని మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలి.
- తప్పులు చేసేవారిని సంస్కరించి నేరరహిత సమాజం నిర్మించాలి.
- తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు హెచ్చరించాలి.
- రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి.
- మహిళలను గౌరించే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది.
- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.

కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా




**మీడియా టుడే మార్చి 11 కోదాడ (మునగాల)-:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మునగాల మండల పరిది ఆకుపాముల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చిక్కోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు, ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరరాహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారు, పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపినారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఆకుపాముల గ్రామ సమీపంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గుర్తు చేశారు. గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఆకుపాముల గ్రామ సర్పంచ్... విలాసకవి వసుంధర రమేష్ రాజు సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర ఎస్సైలు రవీందర్, ఏడుకొండలు, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు ఉన్నారు.

# మయ్యా అలెక్స్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మణుగూరు ,మార్చి 11(మీడియా టుడే):** సీనియర్ పాత్రికేయులు మయ్యా శ్రీను కుమారుడు మయ్యా అలెక్స్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మయ్యా అలెక్స్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకుడు సామ శ్రీనివాస్ రెడ్డి, 14 టైర్ యూనియన్ అధ్యక్షుడు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్ప, గణేష్ రెడ్డి, పాతూరి వెంకన్న, పోలమూరి రాజు,శ్రీనివాస్,చారి, త్రిమూర్తులు, కటుకూరి శ్రీను, కోడి అశోక్, జి.వి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలాలకు సాగునీరు విడుదల

**రైతుల సంక్షేమమే లక్ష్యం - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**సుమారు 800 ఎకరాల భూములకు సాగునీరు అందే అవకాశం.**



**బూర్గంపహాడ్,మార్చి 11(మీడియాటుడే):**
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.బూర్గంపాడు మండలం నకిరిపేట పరిధిలోని దోమలవాగు నుంచి దిగువనున్న పంటపొలాలకు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దోమలవాగు ద్వారా లక్ష్మీపురం, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపాడు, మొరంపల్లి బంజర, నకిరిపేట, గోపాలపురం, పోలవరం, కొమ్ము నకిరిపేట, వేపలగడ్డ గ్రామాల పరిధిలోని సుమారు 700 నుండి 800 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందనున్నట్లు చెప్పారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కీలకమైన సీతారామ ప్రాజెక్ట్‌తో దోమలవాగును అనుసంధానిస్తూ మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.రైతులకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించేందుకు ఎప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే చొరవతో పంటపొలాలకు నీరు అందడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిరిపేట పాఠశాలపై ఎమ్మెల్యే పాయం ఆకస్మిక తనిఖీ



**బూర్గంపాడు ,మార్చి 11(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం నకిరిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే వారి చదువుల పరిస్థితి, ఉపాధ్యాయుల బోధన విధానం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు .అవసరమైన మౌలిక వసతులపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ప్రారంభం కాబోతున్న అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయండి

**ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 11:**
బుధవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర రెడ్డి హాజరై మాట్లాడుతూ పదివేల మంది కార్యకర్తలతో అంజన్న ఆశీర్వాద పాదయాత్ర చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. మార్చ్14 శనివారం ఉదయం 6 గంటలకు మహాశక్తి దేవాలయం, కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్రలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఇల్లంతకుంట మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, సీనియర్ నాయకులు కోలనూరి ముత్తక్క, బత్తిని స్వామి, పండగ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, పినికాశి అనిల్, తుమ్మల పెల్లి కమలాకర్ రావు, పిల్లి గోపాల, కూన బోయిన పరుశురాములు, అంబటి ప్రసాద్, కూనవేణి అనిల్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ఈనెల 22 న సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం

**-మంత్రి పొన్నం ప్రభాకర్**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 11 :**
కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు 53 లక్షల 80 వేల రూపాయల విలువైన 36 రోటోవేటర్లు,2 స్ట్రాబెలర్స్ గడ్డిని కట్టకట్టే యంత్రాలు, వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రైతులకు శ్రమను తగ్గించి అధిక దిగుబడులను సాధించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈనెల 22 న నంగునూరు మండలం నర్మెట్టలో నూతనగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని..ఈ సందర్భంగా మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహించి వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సీఎం పర్యటన కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తామని తెలిపారు. వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో అధికంగా ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని ఇప్పుడు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించేందుకు వీలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను యాత్రికరణలో భాగంగా వ్యవసాయ పరికరాలను తీసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును తరలించే పనులు వేగవంతం చేస్తాం

**-మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 11 :**
డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్ పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చారు. ఈ విషయమై కరీంనగర్ పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా చొప్పదండి సభలో కరీంనగర్ డంపింగ్ యార్డు తరలిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.కరీంనగర్ డంపింగ్ యార్డు శాశ్వతంగా తరలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డంపింగ్ యార్డు ద్వారా ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్వయంగా అక్కడకి వెళ్లి పర్యటించి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కమిషనర్ ప్రఫుల్ దేశాయి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్పొరేటర్ అంజన్ కుమార్, పలువురు కార్పొరేటర్లు,ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.పెద్ద నగరాల్లో చెత్త సేకరణ వ్యర్థాల తరలింపు సమస్యగా మారింది.గతంలో కేంద్ర మంత్రి కట్టర్ కరీంనగర్ కి వచ్చినప్పుడు కరీంనగర్ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నటువంటి అనారోగ్యాలకు కారణం అవుతున్న డంపింగ్ యార్డ్ తరలించాలని విజ్ఞప్తి చేశాం.ఇటీవల ముఖ్యమంత్రి చొప్పదండి వచ్చినప్పుడు కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్య స్థానిక జిల్లా నేతలము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సభా వేదిక మీద నుండి కరీంనగర్ ప్రజలను ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న డంపింగ్ యార్డ్ తరలిస్తామని హామీ ఇచ్చారు.కరీంనగర్ నుండి తరలించిన డంపింగ్ యార్డ్ వరంగల్ కరీంనగర్ మధ్యలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.డంపింగ్ యార్డ్ మేనేజ్మెంట్ విషయంలో ఇబ్బందులు లేకుండా రెండు నగరాల మధ్య ఎవరికి ఇబ్బందులు లేకుండా ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం. శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం కమిషనర్ కార్పొరేటర్లు కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం



జరిగింది.కరీంనగర్ స్మార్ట్ సిటీ లో వెస్ట్ మేనేజ్మెంట్ కి సంబంధించి సరైన చర్యలు తీసుకోలేక పోయారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపులో డైలీ వచ్చే వెస్ట్ మేనేజ్మెంట్. ఇప్పటికే స్టోర్ అయిన వేస్ట్ మేనేజ్మెంట్ ఎలా తరలించాలని దానిపై ఒక విధానాన్ని తీసుకుంటాం.ఒక స్వచ్ఛంద సంస్థ చెత్త తరలించడానికి ముందుకు వస్తున్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రజాప్రతినిధులను అధికారుల బాధ్యత తీసుకున్నాం.డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్ ప్రజల శ్వాసకోస ఇబ్బందులతో పాటు, అనేక వ్యాధులు సంభవిస్తున్నాయి40 సంవత్సరాలుగా పేరుకుపోయిన డంపింగ్ యార్డ్ ను ఇప్పటికిప్పుడు తరలించేందుకు ఒక రోజులో అయ్యేది కాదు, సంవత్సరంలోపు పూర్తి స్థాయిలో తరలిస్తాం. రాజకీయాలకతీతంగా అధికారంలో ఉన్న పార్టీ ప్రజా ప్రతినిధులుగా ముఖ్యమంత్రి హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపుకు చొరవ తీసుకుంటాం.డంపింగ్ యార్డ్ తరలించే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తుంది.

# నిరుపేద విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

**దాతృత్వం చాటిన చింతపల్లి రాంబాబు - విద్యార్థిని ఫీజు చెల్లింపు.**

**ఉన్నత చదువులకు భరోసా..**



**మణుగూరు ,మార్చి 11(మీడియా టుడే):**
లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించారు. మణుగూరు సింగరేణి హై స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న నాగవైష్ణవి అనే విద్యార్థిని పేదరికం కారణంగా స్కూల్ ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉందని తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యుడు చింతపల్లి రాంబాబు దాతృత్వంతో రూ.4,500 స్కూల్ ఫీజును చెల్లించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, జోన్ చైర్‌పర్సన్ మొత్తు శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్న సమయంలో నాగవైష్ణవి ఫీజు చెల్లించలేని విషయం తెలిసిందని తెలిపారు.బాలికల విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్లబ్ తరఫున ఫీజు చెల్లించామని, భవిష్యత్తులో ఈ విద్యార్థిని పదవ తరగతి వరకు చదువుకునేలా ఫీజులను కూడా భరించే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.దేశ అభివృద్ధిలో బాలికల విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, పేదరికం చదువుకు అడ్డంకి కావొద్దని అన్నారు. చింతపల్లి రాంబాబు చేసిన దాతృత్వం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజెస్‌లో భాగంగా విద్యాభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ యువ వికాస్ కార్యక్రమం కింద పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు, సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం నాగవైష్ణవి తల్లి లింగోజు స్వప్న, హై స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు కళ్యాణి,దాత చింతపల్లి రాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి హై స్కూల్ ఉపాధ్యాయుడు లింగంపల్లి దయాకర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్ని తనిఖీ చేసిన కలెక్టర్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే, మార్చి 11 :**
ఉమ్మడి జిల్లా కోహెడ మండలంలో మధ్యాహ్న భోజన ప్రక్రియను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అన్నం, గుడ్డు, పాలకూర పప్పు, మిక్స్ వెజిటేబుల్ కర్రీ లను పరిశీలించారు. పాలకూర పప్పు పలుచగా ఉండటం చూసి అసహనం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో పాలకూర పప్పు ఇంత పల్చగా వండుతారా అని వంట సిబ్బందిపై మండి పడ్డారు. మెనూ పాటిస్తున్న కూరలు నాణ్యతతో ఉండాలని ఇష్టానుసారంగా ఏదో మొక్కుబడిగా వంట చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాల విద్యార్థులకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం కోసమే ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో పలు రకాల కూరగాయలతో కూడిన భోజనాన్ని పెడుతుందని , మధ్యాహ్నం భోజన లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడీలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బలవర్ధకమైన ఆహారాన్ని పెట్టాలన్నారు. ఆకుకూరల్లోమునగ ఆకు వాడాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. పిల్లలతో ఆప్యాయంగా పలకరిస్తూ ఏం తిన్నారు. భోజనం ఎలా ఉందనీ అడుగగా గుడ్డు అన్నం తిన్నామని పిల్లలు కలెక్టర్ కి తెలిపారు .అనంతరం మండలంలోని తంగళ్లపల్లి గ్రామం లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. ఆహార పదార్థాలు తనిఖీ చేస్తూ , రోజు కామన్ డైట్ మెనూ పాటిస్తూ రుచికరంగా వండాలని సూచించారు. విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయం లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.





# శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యా సాధికారతపై సదస్సు

**విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై దృష్టి కేంద్రీకరించండి -డా . యోగితా రాణా**

**నాణ్యమైన విద్యతోనే తెలంగాణ అభివృద్ధి - ఎ. దేవసేన - శాతవాహనను అభివృద్ధి పథంలో నడిపిస్తాం -ఆచార్య ఉమేశ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 11 :**
శాతవాహన విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో విద్యా సాధికారత వంద రోజుల ప్రణాళికపై సదస్సు రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ యోగితా రానా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ విద్యను , నైపుణ్యాలను వేరుగా చూడొద్దని వాటిని కలిపి విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని పేర్కొంటూ నైపుణ్యాల కొరకు ఉపాధ్యాయులు అవసరమైతే ప్రత్యేక శిక్షణ తీసుకోవాలన్నారు. ఈ వందరోజుల విద్య ప్రణాళికలో భాగంగా విద్యాసంస్థలు తమ అక్రిడేషన్లను పెంచుకోవాలని , పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. ఉపాధ్యాయులు తమ బోధనతో విద్యార్థులను వారి జీవిత గమ్యాలను చేరే విధంగా తయారు చేయాలని సూచించారు. మూస పద్ధతిలో బోధనలకు విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తూ సమాజాలను మార్చగల నైపుణ్యాలను పెంచడానికి ప్రయత్నం చేయాలని కోరారు. విద్యార్థి కళాశాలను వదిలేటప్పటికీ ఉద్యోగంతో వెళ్లడానికి మానసికంగా శారీరకంగా అంతిమ లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఉన్నత విద్యా కమిషనర్ దేవసేన మాట్లాడుతూ విద్య ఒక సమున్నతమైన అవకాశాలను విద్యార్థులకు అందించడానికి ఉందని అది విద్యార్థికి జీవితాంతం ఉపయోగపడాలని, ఆ విద్యతో రాష్ట్ర ప్రగతిలో దేశ ప్రగతిలో భాగం కావాలని, అది నాణ్యమైన విద్యతోనే సాధ్యమవుతుందని, సంతులిత విద్యతోనే అన్ని రంగాలలో భాగస్వామ్యంతో పాటు విద్యార్థులలో ఆత్మ ధైర్యాన్ని నింపే విధంగా విద్యా బోధన జరగాలని తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలో నైపుణ్యాల కొరకు ఈ వందరోజుల ప్రణాళిక ఎంతో ఉపయోగపడుతుందని, ఉపాధి అవకాశాలు కలిగిన కోర్సులలో కొన్ని ప్రత్యేక సదస్సుల ద్వారా విద్యార్థులను మేధస్సును బలోపేతం చేయడానికి ఈ ప్రణాళిక ఊతం ఇస్తుందని విశ్వవిద్యాలయాన్ని తెలంగాణలో ముందు వరుసలో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. మరొక ప్రత్యేక అతిథిగా విచ్చేసిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ విద్యారంగంలో విశిష్ట పరిశోధనల కొరకు విశ్వవిద్యాలయాలు తమ కళాశాలలతో భాగస్వామ్యం పెంచుకొని విద్యార్థుల భవిష్యత్తు కొరకు బాటలు వేయడం వల్ల విద్యార్థులకు అత్యుత్తమ బోధన అవకాశాలు అందించడంలో విశ్వవిద్యాలయాలు ముందుండాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యా సాధికారత కొరకు డిగ్రీ కళాశాలలతో విద్యా సంబంధమైన ఒప్పందాలు కుదుర్చుకొని ఈ వంద రోజుల ప్రణాళికలో విద్యార్థులను అత్యుత్తమతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రెండు సాంకేతిక సంస్థలతో విద్యా సంబంధమైన ఒప్పందాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాక్కడే, ఇతర జిల్లా అధికారులు, విశ్వవిద్యాలయ ఐక్యూఏసి డైరెక్టర్ డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ మౌలానా ఉర్దూ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య రమాదేవి, విశ్వవిద్యాలయ విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఇస్తున్నారు మంచిదే

**అలాగే కేసులు ఎత్తివేయండి -భూదాన భూములపై శ్వేత పత్రం ప్రకటించండి**

**మిగతా లబ్ధిదారులకు కూడా ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వండి - ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఆలస్యంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను గుర్తించి ,వెలుగుమట్ల లోని భూదాన భూముల లబ్ధిదారులకు ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వడం మంచి నిర్ణయం , అలాగే భూదాన భూముల అంశంలో అరెస్టు కాబడ్డ వారందరి పై కేసులు ఎత్తివేసి ,భూదాన భూముల మొత్తం వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలని ,మిగతా లబ్ధిదారులకు సైతం ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పి భూదాన భూముల లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని , మిగతా లబ్ధిదారులకు కూడా ఇక్కడే ఇండ్ల స్థలాలు ఇ చ్చి న్యాయం చేయాలని కోరారు. వారంతా పేదలు నిజమైన లబ్ధిదారులు గా భావించారు కాబట్టే అధికారులు ఆ లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించుకున్న విషయం స్పష్టంగా అర్థం చేసుకుంటే మరి కేసులు ఎందుకు ,ఆందోళనలు ఎందుకు,కూల్చివేతలు ఎందుకు జరిగాయో వివరించాలని తెలిపారు. ఇతర చోట్ల నుండి వచ్చిన లబ్ధిదారులకు వారి సొంత ప్రాంతాలలోనే ఇళ్లస్థలాలు కేటాయిస్తా మనడం సమంజసంగా లేదన్నారు. వారికి కూడా ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూదాన బోర్డు చైర్మన్ చెప్తున్న దానికి విరుద్ధంగా అధికారులు భూదాన భూముల లెక్కలను తగ్గించి చెప్పటం వెనుక కుట్ర ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. 62 చిల్లర ఎకరాల స్థలాన్ని 31 ఎకరం వరకు కుదించి , ఇదే భూదాన భూమి మొత్తం అనడం భావ్యం కాదన్నారు. అసలు వెలుగుమట్ల లో అది కారులు పేర్కొంటున్న సర్వే నెంబర్లను అనుసరించి మొత్తం భూదాన భూమి ఎంత ఉందని , ప్రవేట్ భూమి ఎంత ఉంది. ప్రభుత్వ భూమి ఎంత ఉంది ? ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నే కాకుండా మొత్తం రాష్ట్రవ్యాప్తంగా భూదాన భూమి ఎంత ఉంది ? ఎవరెవరి చేతులలో ఎంత భూమి ఉందో ఎవరెవరు ఆక్రమించుకున్నారు ?ప్రభుత్వమే తన అవసరాలకు ఎంత ఉంచుకున్నది ? అనే అంశాలపై సమగ్ర వివరాల ను అందించేందుకు గాను శ్వేతా పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.తెల్లారుజానే అమానుషంగా ఇళ్లు కూల్చి వేత ఘటనలో మద్దతు ప్రకటించిన వారి పై ,ప్రశ్నించిన వారి పై ,పాత్రికేయుల పై కేసులు నమోదు చేయడం అన్యాయం ,వెంటనే కేసులు చేయడంతో పాటు ఈ ఉదంతంలో అతి ఉత్సాహం చూపించిన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన అవసరం - విద్యార్థుల హాజరు పెంచాలి**

**చంద్రుగొండ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి11(మీడియా టుడే):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని బెండలపాడు గ్రామంలో పాఠశాలలు, అంగన్‌వాడీ భవన నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, ఆశ్రమ పాఠశాల, బస్టాండ్ పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.బెండలపాడు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్ నీరు, మిషన్ భగీరథ నీరు, ఆర్వో నీటిలో లవణాల తేడాలను ప్రజలకు వివరించారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న సురక్షిత త్రాగునీటిని ప్రజలు వినియోగించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అధికారులు మరింత చురుకుగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం, గుడ్ల పంపిణీ తదితర విషయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు తక్కువగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసి ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల మరుగుదొడ్ల పరిశుభ్రత, వంటగది నిర్వహణను కూడా పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చంద్రుగొండలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అనంతరం చంద్రుగొండ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి తరగతి గదులు, వంటగది, త్రాగునీటి వసతి, కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అవసరమైన మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఫిజికల్ ట్రైనర్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తదుపరి చంద్రుగొండ బస్టాండ్ను సందర్శించి పారిశుద్ధ్య కార్యక్రమాలను సమీక్షించారు. బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బస్టాండ్‌లో నిర్మించిన కమ్యూనిటీ మరుగుదొడ్లను పరిశీలించి వాటిని పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం ,మార్చి 11(మీడియా టుడే):**
అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సిఎంఆర్ఎఫ్ సహాయం పెద్ద తోడ్పాటుగా నిలుస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం మణుగూరు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అశ్వాపురం మండలానికి చెందిన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు



**అశ్వాపురం ,మార్చి 11(మీడియా టుడే):**
పాములపల్లి గ్రామపంచాయతీకి చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు అవసరమైన సదుపాయాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతతో చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు.గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పాములపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ : -కె. హైమావతి





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , మార్చి 11 :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలంలో ని తంగళ్లపల్లి గ్రామ శివారులో దాదాపు 23 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ప్రాంతం మొత్తం కలియ తిరిగారు. రాష్ట్రంలోనే నిర్మాణ పురోగతిలో మొదటి స్థానంలో ఉందని , 23 ఎకరాల్లో అతి పెద్ద విద్యాసంస్థ నిర్మాణం కావున మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో యుద్ధ ప్రతిపాదకన పూర్తి చెయ్యాలని, ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు తరుచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి

**- దాచారం హైస్కూల్లో పద వ, తరగతి విద్యార్థుల వీడ్కోలు హంగామా -**

**పాల్గొన్న విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్.**
**మీడియా టుడే : మార్చి 11:**
విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఇల్లంతకుంట విద్యాధికారి చెప్పాలా శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఇల్లంతకుంట మండలంలోని దాచారం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఇల్లంతకుంట విద్యాధికారి చెప్పాల శ్రీనివాస్ గౌడ్ హాజరు య్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం ఎంఈఓ కు విద్యార్థులకు నృత్యాలను నేర్పించిన సుమన్ శివానికి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా శాలువ లు కప్పి సన్మానం చేసారు వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు చేస్తూ ఉర్రూతలు ఊగించారు. విద్యార్థులు వేసిన స్టెప్పులు చూపరులను హోరెత్తించాయి. దాచారం, బోటిమిధిపల్లి సర్పంచులు కుడుముల రేణుక నాగరాజు, శివాని సుమన్, ప్రధానోపాధ్యాయురాలు రాణి, తుంకుంట నర్సటందర్ రెడ్డి, శ్రీను, దావిద్, శ్రీనివాస్, సురేష్, సంజీవ్, శ్రవణ్, విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు, ఉపసర్పంచ్ అనిత విక్రమ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీడియా టుడే
గురువారం,మార్చి 12, 2026

# అన్న మాట ప్రకారం 15 రోజుల్లోనే భూధాన్ నిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మలతో కలిసి వెలుగుమట్ల నిర్వాసితులకు పట్టాల పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

**'కబోదుల' పాలనలో పేదోడి ఘోష.. 'ఇందిరమ్మ' రాజ్యంలో పట్టాల పండుగ**

**కూల్చినోళ్లే నీతులు చెబుతారా?.. విపక్ష నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు**

**పగటి కలలు కనకండి.. 'రెడ్ బుక్' రాసే నైతిక హక్కు మీకు ఎక్కడుంది? అంటూ ఘాటు విమర్శలు**







**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : రాజకీయం అంటే గద్దెనెక్కి దొరతనం చేయడం కాదు, పేదోడి కన్నీరు తుడవడం. ఈ నెల 1వ తేదీన ఇదే వేదిక మీద నుంచి హామీ ఇచ్చాను. 15 రోజుల్లోపు మీ సమస్య పరిష్కరిస్తానని అన్న మాట ప్రకారం, ఇచ్చిన గడువు కంటే ముందే బాధితులుగా ఉన్న నా కుటుంబ సభ్యులను లబ్ధిదారులుగా చూడటం నాకెంతో గర్వంగా ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఖమ్మం ఐడీఓసిలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన 311మంది వెలుగుమట్ల నిర్వాసితులకు ఇండ్ల పట్టాలు, మంజూరు పత్రాలను అందజేశారు.

**కళ్లుండి చూడని కబోదులు!**

గత ప్రభుత్వ పదేళ్ల వైఫల్యాలపై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు. "2017 నుంచి ఈ ఆడబిడ్డలు తాగడానికి నీళ్లు లేక, పాములు, జెర్రుల మధ్య నరకం అనుభవిస్తుంటే గత ప్రభుత్వానికి కళ్లు కనపడలేదా? కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవహరించారు. 2023లో ఇదే కాలనీని కూల్చేయ డానికి ప్రయత్నించినప్పుడు పేదలు మిమ్మల్ని ప్రతిఘటిస్తే తోకముడుచుకుని వెళ్లిన మీరు, ఈరోజు పేదోడి గురించి అవాకులు చెవాకులు పేలుతారా? మీకు ఆ నైతిక హక్కు ఎక్కడుంది?" అని మండిపడ్డారు.

**పగటి కలలు 'రెడ్ బుక్' హెచ్చరికలు!**

ప్రతిపక్ష నేత 'రెడ్ బుక్' రాస్తాననడంపై పొంగులేటి ఎద్దేవా చేస్తూ ఘాటుగా స్పందించారు. చీకటి పడకముందే ఎండలో పగటి కలలు కంటున్నారు. నేను ముఖ్యమంత్రినని, కాబోయే ముఖ్యమంత్రినని ఊహల్లో ఊగిసలాడకండి. మీ రెడ్ బుక్కులు రాసేదో.. మీరు వచ్చిన తర్వాత కక్షలు చూపించే కార్యక్రమమో.. అసలు అటువంటి అవకాశం తెలంగాణ ప్రజలు మీకు ఇవ్వరు. మీ పగటి కలలు కలలుగానే మిగిలిపోతాయి. మీ దొరల పోకడలు ఇక సాగవు" అని హెచ్చరించారు.

**అర్హతే మా ప్రామాణికం**

రాజకీయ కక్షసాధింపులు ఉండవని మంత్రి స్పష్టం చేశారు. చివరికి మా మీద దుమ్మెత్తి పోసిన వాళ్లయినా సరే.. వారు నిజంగా అర్హులై ఉంటే చాలు, కడుపున పెట్టుకుని వారికి పట్టాలు ఇచ్చాం. ఇది పేదోడి దీవెనలతో వచ్చిన ప్రజా ప్రభుత్వం. 311 మందికి ఇక్కడే స్థలంతో పాటు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఉన్న మరో 101 మందికి వారి వారి గ్రామాల్లోనే ఇందిరమ్మ మంజూరు పత్రాలు పంపామన్నారు. పేదోడి సొమ్ము దోచుకున్న కేటుగాళ్లు ఎంతటి వారైనా సరే.. ఉక్కుపాదంతో తొక్కి, ఆ సొమ్మును తిరిగి ఇప్పించాలని సీపీకి స్పష్టమైన ఆదేశాలిచ్చారు.యుద్ధ ప్రాతిపదికన మోడల్ కాలనీకేవలం పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకోమని, వారం రోజుల్లోనే తాగునీరు అందిస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజీతో పాటు స్కూల్, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా వరద కాలువ మట్టి అక్రమ తరలింపు

**జగిత్యాల మీడియా టుడే- మార్చ్ 11**

జగిత్యాల పట్టణానికి సమీపంలో ఉన్న అంతర్గాం వడ్డెర కాలనీ వద్ద వరద కాలువ మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఎలాంటి అధికార అనుమతి పత్రాలు లేకుండానే ప్రతిరోజూ మట్టిని తరలించడం ఆనవాయితీగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.అంతర్గాం వడ్డెర కాలనీకి ఆనుకుని ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో వరద కాలువ నుంచి మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.సమాచారం అందుకున్న మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరిస్తూ వీడియోలు చిత్రీకరిస్తుండగా, అక్కడ ఉన్న అనుచరుడు





దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. "ఇలాంటి విష యాలకు చాలా మంది వచ్చారు, చాలానే చూశాం" అని వ్యాఖ్యానిం చినట్లు సమాచారం .మీడియా ప్రతినిధులు మట్టి తవ్వకాలకు అనుమతి ఉందా అని ప్రశ్నించగా, "ఎలాంటి అనుమతి లేదు మీరు వెళ్లండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.ఈ విషయంపై రూరల్ ఎంఆర్ఓను సంప్రదించగా, "మా కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ఎవరైనా అనుమతి లేకుండా మట్టి లేదా మొరం తరలిస్తే వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు పెడుతామని తెలిపారు.

# ఏడు గ్రామాల ప్రజల అవస్థలు

**కనిపించని ప్రజా ప్రతినిధులు - యమ ద్వారాన్ని తలపిస్తున్న రామాపురం రోడ్డు**

**స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చర్య తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 11 కోదాడ (చిలుకూరు)**

కోదాడ పట్టణ నుంచి ఉత్తమ్ పద్మావతి నగర్, బాబు నగర్, రామాపురం, నరసింహాపురం, రామనగర్, కొత్త కొండాపురం, పాత కొండాపురం, ఏడు గ్రామాల ప్రజలు రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు స్థానికంగా జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆరోజు ఈ ఏడు గ్రామాల ప్రజలకు డబల్ ఆ రోడ్డు వేపిస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేశారు స్థానికంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు, భౌగోళికంగా కాంగ్రెస్ కి మంచి ఓటింగ్ ఉన్న గ్రామాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కె మెజార్టీ వచ్చింది, అలాగే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గంలో బరిలో ఉన్నప్పుడు ప్రజలు మంచి మెజార్టీ ఇచ్చారు, కానీ అభివృద్ధి విషయానికి వస్తే ఎన్నికలు జరిగి 20 నెలలు గడుస్తున్నా , తెలంగాణ రాష్ట్ర లో డెవలప్ లేని ఏరియాలో కూడా రోడ్డు వేస్తున్నారు, కానీ కోదాడ పట్టణానికి దగ్గర్లో ఉన్న గ్రామాలకు రోడ్డు వెయ్యటలేదు, ఈ ఏడు గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు కలగానే మిగిలింది, దీనికి కారణం గ్రామాలలో రాజకీయ నాయకులు రెండు గ్రూపులుగా ఏర్పడి వారి మధ్య వర్గ పోరు పెట్టుకోవడమే గాని ప్రజల అవసరాల దుష్ట స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవటలేదు అని ప్రజలు వాపోతున్నారు, రాజకీయ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కాడ మంత్రి కాడ ఈ రోడ్డు సమస్యను గట్టిగా వినిపించట్లే అని ప్రజలు భావిస్తున్నారు, ఇప్పటికైనా ఈ ఏడు గ్రామాల రాజకీయ నాయకులు వారి మధ్య ఉన్న వర్గ పోరును పక్కకు పెట్టి ముకుముడిగా ఈ రోడ్డు సమస్యను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు భావిస్తు న్నారు, ఈ రోడ్డుకు విముక్తి కలిగించాలనిఈ ఏడు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు, మరి ఉత్తం పద్మావతి నగర్ బాబు నగర్ మధ్యలో రోడ్డు సగానికి కోతకు గురైంది ప్రజలు అరిచేతులో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం కొనసాగిస్తున్నారు, ఇప్పటికైనా తక్షణమే మరమ్మత్తులు చేపట్టి రమణ వ్యవస్థకు ప్రజల యోగషామాలకు భంగం కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరుకుంటున్న స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు,



# కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన ఇద్దరు బాలురు

## మృతదేహాలు గా లభ్యం

**( సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్ : మీడియా టుడే మార్చి 11 :**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో తీవ్రవిషాదం చోటుచేసుకుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లిన ఇద్దరు బాలురు గల్లంతయ్యి మృత జీవులుగా కనిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఉర్దూ పాఠశాలలో ఖురాన్ విద్యను అభ్యసిస్తున్న బాలురు రంజాన్ మాసం కావడంతో స్కూల్ నుంచి ఇంటికి వచ్చినట్టు సమాచారం.చేపల వేట కోసం అని కృష్ణా నదిలోకి చిన్న పడవపై వెళ్లి ప్రమాదవశాత్తు నది లో పడిపోయి మృతదేహాలుగా లభ్యమైనారని సమాచారం. మృతులు సద్దాం (13),సమీర్ (15) అన్నదమ్ములుగా గుర్తింపు. తల్లిదండ్రులు శోకసంద్రంలో కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు . గ్రామంలోని ప్రజలంతా కన్నీటి పర్యంతమవుతున్నారు.



# కొమరం లక్ష్మణరావుకు గౌరవ డాక్టరేట్

**వ్యవసాయ రంగం, సామాజిక సేవలకు గుర్తింపుగా డాక్టరేట్.**

**పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మణరావు.**



**మణుగూరు ,మార్చి 11(మీడియా టుడే):**

మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. యూనివర్సిటీ చైర్మన్, ఫౌండర్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్, కో–ఫౌండర్ రాయన్ మోర్గాన్ కైట్, కన్వీనర్ చేతుల మీదుగా లక్ష్మణరావుకు డాక్టరేట్ బిరుదు అందజేశారు.వ్యవసాయ విస్తరణ అధికారిగా పలు మండలాల్లో సేవలందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి సేవలను గుర్తించి ఈ గౌరవం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న అఖిల భారతీయ ఆదివాసి వికాస్ పరిషత్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్నందుకు కూడా ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొమరం లక్ష్మణరావు మాట్లాడుతూ తాను చేసిన సేవలకు గాను గౌరవ డాక్టరేట్ లభించడం ఆనందంగా ఉందని తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మడుపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**మీడియా టుడే మధిర:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతున్నాయి. మధిర పురపాలక పరిధిలోని మండపల్లి గ్రామంలో ఐదవ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మి తులసి ఆధ్వర్యంలో బుధవారం పలు అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామ అభివృద్ధి , పరిశుభ్రత మరియు ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు కల్పించాలననే లక్ష్యంతో గ్రామాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మడుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు కౌన్సిలర్ శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు,ప్రజలు పాల్గొన్నారు

# విద్యుత్ కోతలను అరికట్టాలి

## సిపిఎం డిమాండ్



**వలిగొండ మార్చి 11 మీడియా టుడే**

బుధవారం సుంకిశాల గ్రామంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ కోతలు పెరిగాయని ప్రస్తుతం వేసవికాలంలో ఇవి మరింత పెరగడంతో దీనివల్ల రైతులు విద్యుత్ ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వస్తుందని తమ మోటర్లు కాలిపోతున్నాయని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మరోవైపు జనావాసాల్లో ఉండే ప్రజలు విద్యుత్ కోతల వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు విద్యుత్ కోతలను నివారించి సక్రమమైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, చెరుకు జంగయ్య,మంగ పాండు,పోలేపల్లి ఉప్పలయ్య,ఈతాప నగేష్,కాటేపల్లి వెంకటేశం, పోలేపల్లి పెద్ద స్వామి, బోదాసు సోములు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం

**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 11 కోదాడ (చిలుకూరు)**



చిలుకూరు మండలం, రామాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్జీ శివకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "విద్యార్థులు మంచి కలలు కనండి కష్టపడండి , ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే భవిష్యత్తులో మంచి విజయాలు చేకూరుతాయని" తెలియజేశారు, అదేవిధంగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేమూరు సతీష్ హాజరై "విద్యార్థులు మంచి క్రమశిక్షణ, నిజాయితీ,నైతిక విలువలు కలిగి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ ఉపాధ్యాయులు టివైఎల్ఎన్ స్వామి, ఇంజమూరి రామంజలిదేవి, చందా రాములు, సొంటి అరుంధతి, దేవరం వెంకట్ రెడ్డి, నందిగామ పరిమళమ్మ , కుక్కునూరి వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్థిక సహాయం అందజేత



**వలిగొండ మార్చి 11 మీడియా టుడే**

పట్టణ కేంద్రంలో బుధవారం అయ్యప్ప కాలనీ లోని కీర్తిశేషులు పోతగాని సత్తయ్య కూతురు పోతగాని భాగ్య అనారోగ్యంతో మృతి చెందారు,సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ జె ఆర్ ఫౌండేషన్ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సైదమ్మ కు నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 11 కోదాడ (చిలుకూరు)**

చిలుకూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లుకు మాతృవియోగం కలిగింది. బుధవారం చిలుకూరు వారి స్వగృహంలో వెంకటేశ్వర్లు తల్లి సైదమ్మ (75) హఠాన్మరణం చెందారు. ఆమె మృతి పట్ల చిలుకూరు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కస్తూరి రాములు, సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు, స్థానిక జర్నలిస్టులు కొడారు బ్రహ్మం, అనంతరపు గోవిందా చారి, మొక్క వెంకన్న, మల్లం వెంకటేశ్వర్లు తదితరులు సైదమ్మ మృతికి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియలు గురువారం ఉదయం చిలుకూరులో జరుగును.

# వీడ్కోలు సమావేశం




**రాయికల్-మీడియా టుడే-మార్చి 11:**

రాయికల్ మండలం ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి..మంచి ఫలితాలతో గ్రామానికి, చదివిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం వేల్పుల జీవరత్నం పదవ విద్యార్థులకు పరీక్ష పాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, రమేష్, వినోద్, నరహరి, శంకర్, నాయకులు నల్లాల శేఖర్, చిలుక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నియామకం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 11:**

రాయికల్ మండలం ఇటిక్యాల నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి జగిత్యాల జిల్లా ఆత్మ (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) చైర్మన్ గా నియమకం కాగా బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన చైర్మన్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, నాయకులు ముప్పాళ్ళ రామచందర్ రావు, నిరటి శ్రీనివాన్, సాయిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, సామల్ల వేణు, శేఖర్ రెడ్డి, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, సొల్లు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం ఐదవ రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయండి

## సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ పిలుపు




**( సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్ : మీడియా టుడే మార్చి 11:**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న సమాచార హక్కు రక్షణ చట్టం 2005 5వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ పిలుపునిచ్చారు. మఠంపల్లి మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ పోస్టల్ ఆవిష్కరణ ను స్థానిక నాయకుల ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈనెల 24 వ తారీకు మఠంపల్లి మండల కేంద్రంలో జరగబోతున్న సమాచార హక్కు రక్షణ చట్టం 5వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని,ప్రతి ఒక్కరు కూడా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా సమాచారం హక్కు రక్షణ చట్టం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి పౌరుడు ప్రభుత్వ సంస్థలలో సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం తన బాధ్యత విధి అని ఆయన అన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో జవాబుదారీతనాన్ని పారదర్శకతను పెంచడానికి, అవినీతిని అరికట్టడానికి మరియు పౌరులకు సమాచారాన్ని అందించడానికి ఈ చట్టం దోహదపడుతుందని అన్నారు. అక్టోబర్ 12 - 2005 న ఈ చట్టం అమలులోకి వచ్చిందని దీని ప్రకారం ప్రతి భారతీయుడు ప్రభుత్వ, ప్రజా సంబంధిత కార్యాలయాలనుండి రికార్డులు,పత్రాలను, పనితీరును పరిశీలించవచ్చు అని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి మండల నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గంలోని సొసైటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ పాత్ర కీలకం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే - మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి**

**ఫైరింగ్,రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంశలు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే: మార్చి 11:**

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగం కూడా కీలక పాత్ర పోషిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తోందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అభినందించారు సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ (మోబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు ఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన సాయుధ దళాల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు,సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని, అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. వార్షిక మోబిలైజేషన్ శిక్షణలో భాగంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనియల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, నాకబందీ, పికెట్స్, వీఐపీ బందోబస్త్ విధులు, ప్రిసనర్ మరియు క్యాష్ ఎస్కార్ట్ వంటి అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ శారీరక దారుఢ్యం కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు .ఇందుకు మోబిలైజేషన్ శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబ పరమైన మరియు శాఖాప రమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఎస్పీ తెలిపారు. అంతకు ముందు వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న, అధికారులకు సిబ్బందికి సర్థపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారుప్రథమ బి. శ్రీనివాస్.ద్వితీయ.జి. వెంకటేష్.తృతీయ ఏ. ప్రియాంక రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారుప్రథమ. మనోజ్ కుమార్ద్వితీయ బి. శ్రీనివాస్.తృతీయా డి. ప్రియాంక.లకు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐ లు, ఎస్ఐ లు సిబ్బంది ఉన్నారు

# గీసుగొండ పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి11,మీడియా టుడే.**

గీసుగొండ,వేసవి కాలంలో ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కొనాయమాకుల స్టేజ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మామూనూర్ ఏసీపీ వెంకటేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా పోలీస్ శాఖ చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గీసుగొండ ఎస్సైలు కుమార్, అనిల్ పాల్గొన్నారు. అలాగే స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం సమాజ సేవలో ఒక ముఖ్యమైన భాగమని సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మార్చి 13న కామేపల్లి మండలంలో జరిగే పొంగులేటి పర్యటనలు జయప్రదం చేయండి

## డిసిసిబి మేకల మల్లిబాబు యాదవ్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : మార్చి 13వ తేదీ శుక్రవారం కామేపల్లి మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం కు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ,రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య విచ్చేయుచున్న సందర్భంగా పండితాపురం పశువుల సంత నుండి పొంగులేటి శ్రీనన్న వెంట భారీ ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని, కావున పొంగులేటి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా, కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యంగా ఖమ్మం జిల్లా కు ఎక్కువ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిన నేపథ్యంలో దాదాపు ఇప్పటికే 70% పైగా ఇండ్ల నిర్మాణం పూర్తయిందని, ఎక్కడ ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనన్నకు, ఇల్లందు



నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకోరం కనకయ్యకు దక్కుతుందని మల్లి బాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొమనేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, వార్డు మెంబర్లు ధరావతలాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా మండల కాంగ్రెస్ నాయకులు గుగులోతు రవి, దేరంగుల తిరపయ్య మొగిలి శ్రీను,మేకల లక్ష్మీనారాయణ,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రామాపురం పంచాయతీ సెక్రటరీగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**నడిగూడెం మార్చి 11 (మీడియా టుడే)-:**

నడిగూడెం మండలం రామాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గా నామ నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలు గ్రామంలో శానిటేషన్, మంచినీరు పరంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని నాగేశ్వరరావు తెలియజేశారు. స్వచ్ఛ గ్రామానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ బూతుకూరి వెంకట రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ ఏనుగుల వంశీ, సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రుల నిలదీత

**జర్నలిస్టుల ఇండ్ల సమస్యను వెంటనే పరిష్కరించండి**

**టీయూడబ్ల్యూజే టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్**

మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : దశాబ్ద తరబడి అపరిస్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లతో కూడిన జర్నలిస్టుల బృందం నిలదీశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జరిగిన అధికారిక కార్యక్రమంలో ముగ్గురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు జర్నలిస్టుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దశాబ్దాలు తరబడి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, అనేక దఫాలుగా వినతిపత్రాలు విజ్ఞప్తులు, చేస్తున్న తీవ్ర కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వైఖరి సరైంది కాదని, ఇప్పటికైనా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్లస్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలపై సత్వరమే సమాలోచనచేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు అంశంలో కూర్చొని చర్చించి సమస్యను పరిష్కరించుకుందామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యూ జే టి.జె.ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు



మందులు ఉపేందర్,ఎలక్ట్రాన్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సాయి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు పానకాలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, సుధాకర్, ఐజేయు నాయకులు గుండ్ల రాంబాబు, టీజేఎఫ్ నాయకులు మోహన్, తోట గణేష్, తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి

**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల --దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం.**

**-వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు - 311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు.**

**-101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు --యుద్ధ ప్రాతిపదికన మౌళిక వసతుల కల్పన పనులు.**

**-దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం--వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు.**









మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మలనాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు.రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు.ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు.త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలను మోసం చేసి దళారులు వసూలు చేసిన డబ్బు ఒక్క రూపాయి కూడా వదలకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి బాధితులకు అందించాలని మంత్రి పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన రహదారులు, విద్యుత్, మంచి నీరు, రోడ్లు, డ్రైయిన్ వంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తామన్నారు.డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ని తీసుకువచ్చి భూ దాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధిదారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడటం జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వెలుగుమట్ల కాలనీ అద్భుతంగా తీర్చి దిద్దుతామని, పేదల దగ్గర డబ్బులు వసూలు చేసిన దళారుల వివరాలు పోలీసులకు అందించాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ**

వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్డు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లేఔట్ వేసి 311 ప్లాట్ లు చేశామని, లబ్ధిదారులకు పారదర్శకంగా సాఫ్ట్ వేర్ తో మానవ ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా ప్లాట్ లు కేటాయించామని తెలిపారు. 1953 రికార్డుల ప్రకారం 147, 148, 149 సర్వే నెంబర్ లో 31 ఎకరాల 7 గుంటల భూమినీ రాజా రామారావు భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు.

**ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ**

2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూ**

గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దళారులు కొంతమంది పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను లబ్ధిదారులు కోరారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టిఎస్ఓ ల శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



**జగిత్యాల మీడియా టుడే- మార్చు 11**

జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, విద్యార్థులు డిసెంబర్ నెలలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలో సత్తా చాటారు.. పట్టణంలోని ఒకటి మరియు రెండు బ్రాంచ్ల విద్యార్థులు ఏడవ తరగతి విద్యార్థి వరుణ్ శివ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్, 6వ తరగతి విద్యార్థిని ఎం భార్గవి,5వ తరగతి విద్యార్థిని ప్రదీప్త మొదటి బహుమతిగా లెనోవా టాబ్ బహుమతులుగా గెలుపొందారు.. విద్యార్థుల ఉత్తమ ప్రతిభను స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం విద్యలో రాణించడంతోపాటు పోటీ పరీక్షల్లో కూడా నైపుణ్యత సాధించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి విద్యాసంస్థకు, మరియు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆంక్షించారు.. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్స్ టీ .సచిన్, సారిక, చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఏ జీ ఎం రాజు, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, కరీంనగర్ కోఆర్డినేటర్ ప్రవీణ్, అకాడమిక్ డీన్ బి. శ్రీనివాస్, నిరోషా, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా పర్యవేక్షణ కమిటి

## మండల విద్యాధికారి ఛత్రు నాయక్




**( మీడియా టుడే గరిడేపల్లి)**

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గుణత్మక విద్య పెంపొందించుటకు జిల్లా పర్యవేక్షణ కమిటీ ని జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి ( డిఇఓ ) ద్వారా నియామకం అయిన నోడల్ టీం ఈరోజు ప్రాథమిక పాఠశాల గరిడేపల్లి ని సందర్శించింది ఈ నోడల్ టీం తో స్థానిక ఎంఈఓ ఛత్రు నాయక్ కల్సి పర్యవేక్షణ చేసారు. నోడల్ టీం తో కల్సి పలు రికార్డ్స్, మధ్యాహ్న భోజనం, గ్రంధాలయం, పార్మేటివ్ ఒసమ్మటివ్ పరీక్ష ఫలితాలు, సీసీఇ రిపోర్ట్స్ పరిశీలించి సంతృప్తి వెలిబుచారు ఉపాధ్యాయుల కిషోర్ బాబు, దీప్తి బోధన ని పరిశీలించి అభినందించారు ప్రధానోపాధ్యాయులు హైమావతి ని నోడల్ అధికారి కే గోపిరెడ్డీ, నోడల్ సభ్యులు చారుగుండ్ల రాజశేఖర్, రఘు నాయక్ పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ లో 10 మెడల్స్ సాధించిన బూడిగెబోయిన శివశంకర్


**( మీడియా టుడే గరిడేపల్లి )**



గరిడేపల్లి గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవితం కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన బుడగబోయిన వెంకటనారాయణ శాంత లకి మొదటి సంతానం బూడిగెబోయిన శివశంకర్ నిరుపేద కుటుంబంలో జన్మించాడు. 22 సంవత్సరాల వయసు కలిగిన బుడగబోయిన శివ శంకర్ తాను చిన్ననాటి నుండే పవర్ లిఫ్టింగ్ పై శ్రద్ధ ఉండటంతో కోచ్ కుమార్ సహాయంతో పవర్ లిఫ్టింగ్ లో పట్టు సాధించాడు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో 4 మెడల్స్ జిల్లా స్థాయిలో 6 మెడల్స్ ని ఇటివల జరిగిన సీఎం క్యాంపు లో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇటివల జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ కాంఫిటిషన్ లో కోచ్ కుమార్ సహయసహకారాలతో పవర్ లిఫ్టింగ్ లో పాల్గొని రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి అతి చిన్న వయసులో మెడల్స్ సాధించి గరిడేపల్లికి పేరుప్రఖ్యాతులు గావించినందుకు గరిడేపల్లి మండల హెడ్ క్వార్టర్ లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముఖ్య నేతలు అభినంధించారు. వారి బంధువులు స్నేహితులు ఆనంధాన్ని వ్యక్తం చేశారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ దంపతులు

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 11,మీడియా టుడే.**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు కలిసి మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వర్ణ దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణకు అభినందనలు తెలియజేశారు. మహిళల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేయడంలో ఆమె ముఖ్య పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని ఎర్రబెల్లి స్వర్ణ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి

**ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకం**

**రెండు దశల్లో జనగణన - కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జనగణన 2027పై చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 11:**

జనగణన – 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై " సెన్సస్ ఫర్ వెల్ఫేర్ " పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జీ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్ సూపర్ వైజర్లుగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు.రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు.డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు.శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలవనరులను కాపాడుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 11**

భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని, నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జలవనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. కేంద్రీయ భూగర్భ జల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖ, జలవనరులు, నదీ జలాల అభివృద్ధి గంగా పునరుజ్జీవ విభాగం ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని సంబంధిత శాఖల ఇంజనీర్లు, క్షేత్ర, సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాలను సంరక్షించుకోవడంపై నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తారని వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలు కావడానికి, కాపాడుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి, నిర్వహించడానికి ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి నదీ జలాలను ఒడిసి పట్టుకున్నట్టే, అంతరించిపోతున్న భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, తదితర నిర్మాణాలు ఉపయోగపడతాయన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు ఇలాంటి శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలు సద్వినియోగం చేసుకుని జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు ఉన్నతాధికారులు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సిజిడబ్ల్యుబి శాస్త్రవేత్త డాక్టర్ పండిట్ మధునూర్ మాట్లాడుతూ సాంకేతిక పరంగా భూగర్భ జలాలను కాపాడుకోవడం, వీటికి ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. భూగర్భ జలాలను కాపాడుకునే విషయంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని ఫలితంగా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. డాక్టర్ సుధీర్ బాబు, సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ భూగర్భ జలాల ప్రాముఖ్యత మరియు వాటి పరిరక్షణ అనే అంశం మీద అందరికీ అర్థమయ్యే విధంగా, అర్థవంతంగా, ఉదాహరణలతో వివరించారు మరియు సభ వేదికను నిర్వహించారు. మేడ్చల్ జిల్లా యొక్క భూగర్భ జల స్థితిగతులను జిల్లా భూగర్భ జల అధికారి, ఎం. హరీష్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రీయ భూగర్భ జల మండలి మరియు భూగర్భ జల శాఖ మేడ్చల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ముద్రించిన అక్విఫర్ మేనేజ్మెంట్ మరియు భూగర్భ జల గణన నివేదికలను అతిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిజిడబ్ల్యుబి శాస్త్రవేత్తలు మాధవ్, యాదయ్య, రాంబాబు, అమన్ జైన్ మరియు భూగర్భ జల శాఖ నుండి సత్యనారాయణ, వంశీకృష్ణ, కార్తీక ప్రియ, కమల కుమారి, కార్తీక్, రాకేష్, పవన్ కుమార్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులలో కలలు నైపుణ్యాన్ని వెలికి తీయాలి

**కలెక్టర్ మను చౌదరి**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: మార్చ్ 11**



విద్యార్థులలోని కళలు మరుగున పడకుండా సరైన గుర్తింపు పొందేలా వెబ్ సైట్ క్రియేట్ చేసి అందులో అప్ లోడ్ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. బుధవారం ఘట్కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న బోధన పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూచిపూడి, గిటారు, కీబోర్డు, పెయింటింగ్ వంటి విభాగాలను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్ కోర్సుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ ను పరిశీలించి, ఒక కొత్త వెబ్ సైట్ ను క్రియేట్ చేసి అందులో విద్యార్థుల పెయింటింగ్స్ ను అందుబాటులో ఉంచితే, ఆసక్తి గలవారు ఆర్డర్స్ ఇస్తారని అన్నారు. మ్యూజిక్ ఇన్ స్ట్రూమెంట్స్ నేర్చుకున్నవారితో ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని, ఏమైనా కావాలా అని అడుగగా, విద్యార్థినులు ఆడుకోవడానికి ఫుట్ బాల్, చెస్, వాలీబాల్, అలాగే ఆర్ట్స్ కు కావలసిన ఎక్విప్ మెంట్ కావాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ అవసరమైనవి తప్పకుండా అందిస్తానని అన్నారు. స్కూల్ యాజమాన్యం వారు అవసరమైన వాటి కోసం, అలాగే విద్యార్థులు అడిగిన ఆట వస్తువుల ను కలుపుకొని ప్రతిపాదనలు తనకు పంపాలని సూచించారు. స్టోర్ రూం ను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ అంతలోపే వంట సామాగ్రిని వాడుకోవాలని, నాణ్యత గల వస్తువులనే వాడాలని సూచించారు.

## ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

**మానకొండూర్ మీడియా టుడే మార్చి 11.**

మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి మరియు చెంజర్ల గ్రామాలలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంని ఆయా గ్రామాల సర్పంచ్ లు , ఉపసర్పంచ్ లు ప్రారంభించడం జరిగింది.మొత్తం 271 పశువులకు టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి మండల పశువైద్యాధికారులు డాక్టర్ అరవింద్ రెడ్డి,డాక్టర్ సుస్మిత గార్లు నిర్వహించారు మరియు సిబ్బంది రఫుల్ల,విజయలక్ష్మి,మమత, సంధ్య రాణి, పోచయ్య, కనకయ్య,కిరణ్,అనిత వెంకటయ్య,మల్లయ్య, కొమురమ్మ, మరియ, కుమార్, అరున్ సాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలు కనిపిస్తే వెంటనే 100 కు కాల్ చేయండి

**గ్రామ, మండల ప్రజలకు అత్యవసర హెచ్చరిక**

**మానకొండూర్ సిఐ పి శ్రీలత**




**మానకొండూర్ మీడియా టుడే మార్చి11**
కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలం, మెట్టుపల్లి గ్రామంలో ఇటీవల అంతరాష్ట్ర దొంగల గ్యాంగ్ ద్వారా చోరీ జరిగింది.ఈ దొంగలు పరిసర మండలాల గ్రామాల్లో కూడా మళ్లీ చోరీలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం ఉంది. అందువల్ల గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. జాగ్రత్తలు:రాత్రి సమయంలో ఇళ్ల తలుపులు, కిటికీలు బాగా లాక్ చేసుకోవాలి.ఇళ్లను ఎక్కువ రోజుల పాటు ఖాళీగా వదిలి వెళ్లవద్దు రాత్రి లేదా పగలు సమయంలో అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు కనిపిస్తే వెంటనే 100 కు కాల్ చేయాలి గ్రామంలో కొత్తగా తిరిగే వ్యక్తులపై జాగ్రత్తగా గమనించండి.మీ గ్రామాల్లో లేదా శివారులో కొత్తగా గుడారాలు వేసుకొని నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వ్యక్తులు ఉంటే వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని మీ విలువైన నగలను భద్రంగా భద్రపరచుకోవాలి.గ్రామ భద్రత కోసం పక్కింటివారితో పరస్పరం సమాచారం పంచుకోవాలి.గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలి.మానకొండూర్ సీఐ పి శ్రీలత ప్రజలను కోరారు.

### గ్రామంలో పారిశుద్ధ్య పనులు

## బోరు బావుల మరమ్మతులు

**సర్పంచ్ చెన్నగని సాంబయ్య గౌడ్**





గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా, గ్రామ అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ చెన్నగని సాంబయ్య గౌడ్ నేడు గ్రామంలో పలు పారిశుద్ధ్య మరియు మంచినీటి వసతి పనులను స్వయంగా పర్యవేక్షిం చారు .వేసవి కాలం దృష్ట్యా గ్రామస్తులకు మంచినీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు, గ్రామంలోని పాడైన బోరు బావులను ఆయన యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించారు. అదేవిధంగా, వర్షాకాలం రాకముందే అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు వీధుల వెంట, మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నగని సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ"గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే మా ప్రథమ కర్తవ్యం. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు బావుల రిపేర్లు చేయించాము. దోమల నివారణకు, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. గ్రామ ప్రజలు కూడా పారిశుద్ధ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని" ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉచితపశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య - డాక్టర్ బి. రవినాయక్**

**( మీడియా టుడే గరిడేపల్లి )**




ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా గ్రామాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య మరియు మండల పశు వైద్యధికారి డాక్టర్ బి. రవి నాయక్ లు రైతులను కోరారు.ఈరోజు మండలంలోని గానుగబండ గ్రామం లో ఉచిత మెగా పశువైద్య శిబిరం మరియు గాలికుంటు టీకాల కార్యక్రమం మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. రవి నాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు . ఇట్టి కార్యక్రమాన్ని మొదట గ్రామ సర్పంచ్ శ్రీమతి కడియాల పద్మ అప్పయ్య గారు ప్రారంభించారు. ఇట్టి పశు వైద్య శిబిరాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పశు రైతులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో 45 గేదెలకు, పది ఆవులకి జనరల్ మరియు గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స మరియు 40 దూడలకి నట్టలమందు త్రాపించడం జరిగింది. అదేవిధంగా 150 గేదెలకు గాలికుంటు టీకాల కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు గోపాలమిత్ర సూపర్వైజర్ దుగ్యాల లింగయ్య గారు, సిబ్బంది ఉపేందర్, జవహర్ లాల్ నెహ్రూ, గోపాల మిత్రులు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, మైత్రి సిబ్బంది గోపి, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## బీసీ , ఎస్సీ ఎస్టి, జేఏసీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబంకి సహాయం

**( మీడియా టుడే గరిడేపల్లి )**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ని ం గరిడేపల్లి మండలం కొనాయి గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబం అయిన చిలక సరోజన గారు అనారోగ్యం తో మరణించారు. బాధత్పయ హృదయాలతో నిస్సయత లో ఉన్న కుటుంబానికి టీచర్ అంబేద్కర్ సార్ సహాయంతో బీసీ , ఎస్సీ , ఎస్టి, జేఏసీ ఆధ్వర్యంలో చిన్న సహాయం 25 కేజీ ల బియ్యం కూరగాయలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం జె ఎస్, జిల్లా నాయకులు అంభేద్కర్ సార్ డీఎస్పీ, బీసీ , ఎస్సీ , ఎస్టి, జేఏసీ, హుజూర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అవిరెండ్ల నాగేంద్ర బాబుమండల నాయకులు మేడి నాగరాజు మహారాజ్ మాతంగి సతీష్ మహారాజ్ పిడమర్తి నర్సింహా మహారాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల సమస్యలపై ఫోకస్

**నర్సంపేట అభివృద్ధికి కృషి చేస్తున్న చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీరామానంద్**





**వరంగల్ జిల్లా, బ్యూరో మర్చి 11,మీడియా టుడే.**
నర్సంపేట పట్టణ అభివృద్ధికి మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ తెలిపారు. పట్టణంలోని 12వ మరియు 13వ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామ--గోపి, భూక్య మాత్రు నాయక్‌లతో కలిసి ఆమె పర్యటించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.వార్డుల్లో పర్యటించిన సందర్భంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా మున్సిపాలిటీ తరఫున చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్గదర్శకత్వంలో నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి తరచూ వార్డుల్లో పర్యటిస్తూ, ప్రజలతో నేరుగా మాట్లాడుతున్నామని పేర్కొన్నారు. ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.పర్యటన సమయంలో ప్రజలు తమ సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పర్యటన సందర్భంగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లను వార్డుల ప్రజలు సన్మానించారు. పట్టణ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ పున్నం నరసింహారెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ అశోక్, హర్షవర్ధన్, యాకూబ్, రహీం పాషా, సీనియర్ నాయకుడు మిడిమాలపు దామోదర్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, కాంగ్రెస్ నాయకులు పొన్నం సంతోష్, గుళ్ళ ప్రదీప్, ఆకుల నాగరాజు, భూస నర్సయ్య, జెల్ల రాజు, పొన్నం కృష్ణమూర్తి, గుగులోతు నాగరాజు, గుగులోతు యాకూబ్, పుల్యా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీర కేఫ్ రెండు సంవత్సరాల కొరకు టెండర్లకు ఆహ్వానం

**జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి . ఎం సౌజన్య**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే : మార్చి 11:**
హైదరాబాద్ లో గల నీర కేఫ్ రెండు సంవత్సరాల పాటు నిర్వహించడానికి టెండర్లు ఆహ్వానిస్తునట్లు .ఎం. సౌజన్య రాజన్న సిరిసిల్ల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం వారు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ విధి విధానాలను వివరించారు. గీత కార్మిక సంఘాల నుండి టెండర్ ఆహ్వానిస్తునట్లు అట్టి టెండర్కు రూ.1000 లు ఎండి, టిఓడిడివై టాపర్స్ సిఓపి ఫైనాన్సు కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ (నీర కేఫ్) పేరిట డిడి తీయాలని సూచించారు. ఎక్సైజ్ డిపార్టుమెంటు సర్టిఫికేట్, లైసెన్స్, కుల ధృవీకరణ పత్రం, ఐడి ప్రూఫ్, ఈఎండి రూ. రెండు లక్షలు, సొసైటీ తీర్మానం చేసిన లెటర్, అవసరం ఉంటాయని తెలిపారు. ఆసక్తి వున్న వారు బిడ్ నందు పాల్గొనవచ్చని సూచించారు.బిడ్ ఫైలింగ్ చివరి తేది ఈ నెల 18 ఓపెన్ చేసే తేది ఈ నెల 28 అని వివరించారు. మరింత సమాచారం కోసంఫ్షఫ్.స్త్రీఎటఎ.ఏశీఏ వెబ్సైటు నందు గాని, దగ్గరలో గల ఎక్సైజ్ డిపార్టుమెంటు నందు సంప్రదించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఎం.సౌజన్య సూచించారు

## అత్తాపూర్ లో ప్రభుత్వ భూమి కాపాడలంటూ స్థానిక ప్రజల ఆందోళన

**ఆందోళన జరుగుతుండగానే సడెన్ ఎంట్రీ ఇచ్చిన హైడ్రా చీఫ్ రంగనాథ్**

**స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ - హైడ్రా నే న్యాయం చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన**



**రాజేంద్రనగర్ మీడియా టుడే ప్రతినిధి**
అత్తాపూర్ రాంబాగ్ లోని 354/2, 354/4 వరకు గల సర్వే నెంబర్ లోనీ భూమిని ఒక వర్గం వాళ్లు 100 నుంచి 200 వ్యక్తులు ఒక్కరోజులో చుట్టూ రేకుల షెడ్ వేసి కబ్జా చేశారు.ఆర్డిఓ ఆఫీస్ కి 100 మీటర్ల, దూరంలో, పోలీస్ స్టేషన్ కి అర్థ కిలోమీటర్ దూరంలో, జిహెచ్ఎంసి వార్డ్ ఆఫీస్ కి 10 మీటర్ల దూరంలో, ఎండోమెంట్ ఆఫీస్ కి 50 మీటర్ల దూరం లో ఉన్న ఈ స్థలాన్ని సిక్కు చావుని గురుద్వారా కి సంబంధించిన 100 నుంచి 200 మంది వ్యక్తులు కబ్జా చేశారు.అధికారుల ప్రోద్బలంతోనే ఈ కబ్జా జరుగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ కబ్జా విషయంపై కలెక్టర్,ఎమ్మార్వో,ఆర్డీఓ,పోలీసులకు స్థానికులు పిర్యాదు చేయగా రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని చెప్పారు...మూడు రోజులు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు (బుధవారం)స్థానికంగా ఉన్న అత్తాపూర్ రామ్ బాగ్, హైదర్ గూడ పాండురంగ నగర్ ఉప్పరపల్లి తోపాటు పలు కాలనీవాసులు కలసి కబ్జాకు గురైన స్థలం వద్దే ధర్నాకు దిగారు.. విషయం తెలుసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరియు, రాజేంద్రనగర్ మీూా ప్రకాష్ గౌడ్ ఆందోళన చేస్తున్న స్థలానికి సడెన్ గా వచ్చారు. రెండు వర్గాలతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడే బాధ్యత మాది అని ఆందోళన చేపట్టిన ప్రజలకు హామీ ఇచ్చారు.త్వరలోనే వీటిపై చర్యలుంటాయని ఆయన అన్నారు...ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆందోళన చేసిన ప్రజలను ఎమ్మెల్యే ప్రశంసించారు..ఈ భూమిని ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం కాపాడుకుంటుదని. .చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే అన్నారు..

## చంద్రంపేట పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 11**
: సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు కైరి పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి అనేది ఒక కీలకమైన మలుపని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒత్తిడిని ఎలా అధిగమించాలో సూచించారు. అనంతరం విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను పంచుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైరి పద్మ,ఉపాధ్యాయ బృందం కొండికొప్పుల రవి, వేముల అంజలి, ముంజ రమ,వోద్యారం మధుసూదన్, పి అనిల్ కుమార్, మిరియం , లత, త్రివేణీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన నిర్మాణం ప్రమాదాలకు ఆస్కారం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 11:**
రాయికల్ మండలం అల్లీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర నిర్మిస్తున్న నూతన నిర్మాణం రోడెక్కింది. ఎంతలా అంటే విద్యుత్ స్తంభం దాటి నిర్మాణం సాగింది. మలుపు ప్రాంతంలో నిర్మాణం ఉండటంతో ప్రమాదాలకు ఆస్కారం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ప్రమాదాలు జరుగక ముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు ఆహ్వానం




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి11 :** ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామం సీతారాముల దేవాలయంలో ఈనెల 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు సంబంధించి బుధవారం రోజు పత్రిక ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వేద పండితులు,గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం పత్రిక ప్రతిష్ట చేసి గ్రామ ప్రజలందరినీ మహోత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్లు,మాజీ మార్కెట్ డైరెక్టర్లు,స్థానిక వార్డ్ మెంబర్లు,ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం పరుశురాం,మండల రిపోర్టర్ బొంగోని రాజు,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన కొండ లక్ష్మణ్

**జగిత్యాల మీడియా టుడే - మార్చ్ 11**



జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు బిజెపి కార్యకర్త నక్క శ్రీరామ్ ప్రమాదవశాస్తూ మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు ఇటిక్యాల గ్రామానికి సంబంధి ంచిన సంతోష్ వల్ల తాతగారు ఎదుల్ల పెద్ద నర్సయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన కే ఎల్ గ్రూప్ అధినేత కొండ లక్ష్మణ్ గారు ఈ కార్యక్రమంలో నక్క జీవన్, భాగ్యశ్రీ, మధు, సుంచు సురేష్, రవీంద్ర తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ స్టేట్ టాపర్ గా నల్లి స్నేహిత్.

**ఖమ్మం,మార్చి11(మీడియా టుడే):**



ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్( ఐ బి ఓ) స్టేట్ టాపర్ గా ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్న నల్లి స్నేహిత్ నిలిచాడు. గత నెలలో ఐ బి ఓ నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ కాంపిటేటివ్ పరీక్షల్లో స్టేట్ టాపర్ గా ఎంపికయ్యాడు. బుధవారం హైదరాబాద్ కింగ్ కోటి లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐ బి ఓ చైర్మన్ రామకృష్ణ, ప్రముఖ సినీ నటులు శివ బాలాజీ, ప్రముఖ విద్యావేత్తలు ఎంపికైన విద్యార్థులకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు తాము గత పది సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల తో పాటు తమిళనాడు కర్ణాటకలోనూ ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.ఐ బి ఓ చైర్మన్ రామకృష్ణ చేతుల మీదుగా స్టేట్ టాపర్ బుధవారం నల్లి స్నేహిత్ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. అవార్డు అందుకున్న విద్యార్థి స్నేహిత్ ను ఎస్వీఎం స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. స్నేహిత్ తండ్రి నల్లి శ్యాం ప్రసాద్ ఖమ్మం జిల్లా లో ప్రముఖ జర్నలిస్టుగా ఉన్నారు.

# దళిత తలారి రాధాకృష్ణపై దాడిని ఖండిస్తూ

**మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో - రూరల్ సీఐ కి వినతి పత్రం...**

**స్పందించిన సిఐ. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు**



ఖమ్మం రూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ సమీపాన దళితుడు తలారి రాధాకృష్ణ, బంధువులపై షాప్ పై దౌర్జన్యం చేసి గేటును ధ్వంసం చేసి అద్దాలు పగలగొట్టి కుల దూషణ బూతు పురాణం చేయి చేసుకోవటం ఆటో ధ్వంసం చేసిన దుండగులని తక్షణమే ఎఫ్ఐఆర్ చేయాలని మాల మహానాడు జేఏసీ నాయకులు రూరల్ పిఎస్ సిఐ కలవటం జరిగింది తక్షణమే సిఐ స్పందించి దుండగలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు జేఏసీ నాయకులు మాట్లాడుతూ పోలీస్ వారికి జై భీమ్ అదే విధంగా వారిని వెంటనే రిమాండ్ కు పంపాలని కోరడం జరిగింది తలారి రాధాకృష్ణ పై దాడిని ఖండిస్తూ మాల మహానాడు జేఏసీ నాయకులు దళిత ఉద్యమ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్, జై భీమ్ నారమళ్ళ వెంకన్న, తొగరు భాస్కర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను, కొప్పుల లక్ష్మీనరసింహారావు, కుమ్మరి వీరబాబు, చింతపల్లి వెంకటేశ్వర్లు, కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) గాదరి బాబు, బిందె రమేష్, కరాటే వేణు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ యువకుడు

## రాహుల్ మృతి - అవయవ దానం చేసిన కుటుంబ సభ్యులు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 11:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన బొగ్గుల రాహుల్ అనే యువకుడు హైదరాబాద్ సోమాజిగూడలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్కూటీపై నుంచి కింద పడి తలకు, మొహానికి తీవ్ర గాయాలు కాగా తక్షణమే సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్న క్రమంలో బ్రెయిన్ డెడ్ తో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే..హుజురాబాద్ పట్టణంలోని వివేకనంద కాలనీకి చెందిన బొగ్గుల రాజేశం- అనురాధ దంపతులకు ఇద్దరు కుమారులు కాగా చిన్న కుమారుడైన బొగ్గుల రాహుల్ హైదరాబాదులోనీ టీసిఎస్ లో ఉద్యోగం చేస్తున్నాడు.శనివారం రోజు నైట్ షిఫ్ట్ చేసే క్రమంలో డ్యూటీ ముగించుకొని ఉదయం 5:00 తిరిగి తన రూమ్ కి వెళ్తుండగా సోమాజిగూడ లోని యశోద ఆసుపత్రి ముందు యూటర్న్ తీసుకునే క్రమంలో తను స్కూటీపై నుంచి అదుపుతప్పి కింద పడగా తలకు, మొహానికి తీవ్ర గాయాలు కాగా అక్కడ ఉన్న స్థానికులు తీవ్ర గాయాలైన బొగ్గుల రాహుల్ ని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. వెంటనే బొగ్గుల రాహుల్ మొబైల్ ఫోన్లో రీసెంట్ కాల్స్ చెక్ చేసి వాళ్ళ అన్నకు కాల్ చేసి సమాచారాన్ని అందించారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్అవ్వడంతో రాహుల్ మృతి చెందాడు. కాగా మృతుడి అవయవాలను వారి కుటుంబ సభ్యులు జీవన్దాన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ వారికి దానం చేశారు. ఈ అవయవ దానం ద్వారా మరొకరి ప్రాణం నిలబడుతుం దనిమృతుడి తండ్రి బొగ్గుల రాజేశం తెలిపారు. నా కుమారునికి మరణం లేదు, నా కుమారుడు మరణించినమరొకరి ప్రాణాన్ని నిలబెట్టాడు అంటూ కన్నీరు మున్నీరుగా విలపించాడు. ఈ అవయవ దానం చేసిన మృతుడు బొగ్గుల రాహుల్ కి సోమాజిగూడ యశోదఆసుపత్రిలో ఘనంగా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్స్ నివాళులర్పించారు.

# కావూరి సాంబశివరావు రాజకీయాల్లో, వ్యాపార రంగంలో మచ్చలేని నాయకుడు

## మాజీ ఎంపీ నామ - కావూరి మృతి పట్ల మాజీ ఎంపీ నామ తీవ్ర దిగ్భ్రాంతి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన చిన్న మామయ్య మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎంపీ నామ ఉద్వేగానికి లోనయ్యారు. ఇటీవల నామ కావూరిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. త్వరగా కోలుకుంటారని భావించిన సమయంలో ఇలా జరగడం ఎంతో బాధాకరమని నామ ఆవేదన వ్యక్తం చేశారు. మరణం దేశ రాజకీయాలకు, తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. రాజకీయాల్లో, వ్యాపార రంగంలో ఎంతో అనుభవం గడించిన వ్యక్తి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన వ్యక్తి ,రాజకీయాల్లో, వ్యాపారాల్లో మచ్చలేని నాయకుడే కాక కావూరి నామకు బంధుత్వాల్లో పెద్ద దిక్కుగా ఉండేవారని తెలిపారు. రాజకీయ రంగంలో అడుగుపెట్టిన నాటి నుండి కూడా కావూరి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన అనుభవజ్ఞుడైన నాయకుడని, ఐదుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై, ఒకసారి కేంద్ర జౌళీ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ప్రజా సమస్యలను ధైర్యంగా ప్రస్తావిస్తూ దేశాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. తన దగ్గరకు సహాయం కోరి వచ్చిన ఎందరికో తన వంతు సహాయ సహకారాలు అందించారని, అంతే కాకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందటంతో పాటు దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా కావూరి నిలిచారని నామ తెలిపారు. పారిశ్రామిక రంగం, మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో కూడా చేసిన కృషి చిరస్మరణీయమైందన్నారు. వ్యాపార, రాజకీయాల్లో ఆయన అనుభవం, దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం అనేక మందికి మార్గదర్శకంగా నిలిచిందని వెల్లడించారు.కావూరి సాంబశివరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు అభిమానులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని నామ ఉద్ఘాటించారు

# నియో పోలీస్ కోకాపేట్ సమీపంలో అక్రమ క్రషర్ పై బిఆర్ఎస్ నాయకులు నిరసన

## నిరసన లో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రవణ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**రాజేంద్రనగర్ మీడియా టుడే ప్రతినిధి మర్చి11**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కోకాపేట్ సమీపంలో నియో పోలీస్ దగ్గర అక్రమ క్రషర్ ను నిలిపివేయలని బిఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రవణ్ ఆర్ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి పది ఎకరాల భూమి నీటిని తీసుకున్న యజమాన్యం అదనంగా ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారంటూ ఆరోపణ చేశారు. అక్రమంగా నడుస్తున్న క్రషర్లపై అధికారుల మౌనం వెనుక అంతరంగం ఏముందని టిఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. ఎంతైనా ఇచ్చి పో ఏమైనా చేసుకో అనే విధంగా అధికారుల పొల్యూషన్ బోర్డ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. పర్మిషన్ లేకుండా క్రషర్ నిర్వహిస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని దీనికి రాజకీయపరంగా నాయకులను వాడుకొని ప్రభుత్వ భూములు కానీ నడుపుతున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన




ప్రజలను దోచుకోవడానికే ముందుందని అన్నారు. అక్రమంగా నడిపిస్తున్న ప్రజలపై కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అధికారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 11:**

ఎల్లారెడ్డిపేట సర్కిల్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓ.వెంకటేష్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నూతన సీఐకి శుభాకాంక్షలు తెలుపుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో క్రీయాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేర నియంత్రణకు కృషి చేయాలని కోరారు...

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## బీద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీఠం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి 11**



రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం రోజు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సుమారుగా 842 చెక్కులు లబ్ధిదారులకు వచ్చాయని అన్నారు సుమారు దీని విలువ. 8 కోట్ల 42 లక్షల 976 72 రూపాయలు విలువ ఉంటుందని అన్నారు ఆయన గత ప్రభుత్వం తో పాటు ఈ ప్రభుత్వం కూడా ప్రజలకు సంక్షేమం కోసం బీదరిక నిర్మూలన కోసం ఎంతో కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పడుతుందని సూచించారు రాష్ట్రంలోని అన్ని రంగాలకు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. పెళ్లిళ్లకు ఆర్థిక ఫారం తగ్గాలంటే ఇలాంటి పథకాలు ముఖ్యమని సూచించారు. ఈ యొక్క కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సిబ్బందితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# బండి సంజయ్ నిర్వహించే కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి



**మానకొండూరు మీడియా టుడే మార్చి11**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర ఈ నెల మార్చి 14, 2026 శనివారం రోజున జరగనుంది. ఈ యాత్ర ఉదయం 6 గంటలకు మహాశక్తి టెంపుల్ నుండి ప్రారంభం కానుంది.ఈ యాత్రను విజయవంతం చేయడానికి సంబంధించి మానకొండూరు మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, భాష బోయిన ప్రదీప్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, ఉష కోయిల రమేష్, తాడూరి కిరణ్ రెడ్డి, అశ్విన్ తేజ, భూమయ్య, రమణయ్య, కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నుమోనియా బారిన పడిన చిన్నారుల్లో
# కనిపించే లక్షణాలు ఇవే..



ప్రపంచ వ్యాప్తంగా, భారతదేశంలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు న్యుమోనియా అనే ప్రాణాంతక ఇన్ఫెక్షన్ ను ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాస తీసుకోవడం కష్టతరంగా మారుతుంది. ఇది దాదాపు 30 మిలియన్ల మంది పిల్లలను ప్రభావితం చేస్తుందని గణంకాలు చెబుతున్నాయి. ఈ ఇన్ఫెక్షన్ కూడా అధిక మరణాల రేటును కలిగి ఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలలో 14 శాతం మంది మరణాన్ని ఎదుర్కోవచ్చు. బ్యాక్టీరియా, వైరస్ లు ఈ న్యుమోనియాకు ప్రధాన కారణాలు. న్యుమోనియా కారణంగా ఊపిరితిత్తులు బలహీనపడడంతో పాటు మొత్తం రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. కనుక పిల్లలల్లో న్యుమోనియాను ముందుగానే గుర్తించడం అవసరం.

### కఫంతో కూడిన దగ్గు..

న్యుమోనియా లక్షణాలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స ఇవ్వడం వల్ల పిల్లలల్లో మరణాల రేటును కూడా తగ్గించవచ్చు. న్యుమోనియా బారిన పడినప్పుడు పిల్లలల్లో కొన్ని సంకేతాలు, లక్షణా లు కనిపిస్తాయి. వీటిని చాలా మంది గుర్తించరు. సాధారణ జలు బు, దగ్గుగా భావిస్తూ ఉంటారు. కనుక పిల్లల్లో న్యుమోనియా లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. నిరంతరం పొడి దగ్గు రావడం లేదా క?ఫంతో కూడిన దగ్గు రావడం శరీరంలో న్యుమోనియా ఉందని చెప్పడానికి ఒక సంకేతం. ఈ దగ్గు ఊపిరితిత్తుల్లో వాపు , అవి శ్లేష్మం లేదా ద్రవంతో నిండడం వల్ల వస్తుంది. ఈ శ్లేష్మాన్ని లేదా ద్రవాన్ని బయటకు పంపడానికి పిల్లలకు దగ్గు వస్తుంది. సాధారణ దగ్గులా కాకుండా న్యుమోనియా వల్ల వచ్చే దగ్గు బొంగురుగా ఉంటుంది, తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. న్యుమోనియా ముఖ్య లక్షణాల్లో వేగంగా శ్వాస తీసుకోవడం కూడా ఒకటి.

### శరీర ఉష్ణోగ్రతలో మార్పులు..

ఊపిరితిత్తుల్లో ద్రవం పేరుకు పోవడం వల్ల ఆక్సిజ?న్ సరఫరాలో ఇబ్బందులు త?లెత్తుతాయి. పిల్ల?ల ఛాతిని చూసి ఈ ల?క్ష?ణాన్ని గమనించాలి. వైద్యులు కూడా ఎక్కువగా పిల్ల?ల ఛాతిని గమనించి న్యుమోనియాను గుర్తిస్తారు. న్యుమోనియా ఉన్న పిల్ల?ల?ల్లో ఛాతి నొప్పి లేదా ఛాతిలో అసౌక?ర్యం ఉంటుంది. ఊపిరితిత్తులు వాటి ప?నుల?ను స?రిగ్గా నిర్వ?హించ?క?పోవ?డం వ?ల్ల ఈ అసౌక?ర్యం తలెత్తుతుంది. శ్వాస తీసుకోవ డానికి ప్ర?య?త్నించిన?ప్పుడు ఈ అసౌక?ర్యం లేదా నొప్పి మ?రింత తీవ్ర?త?రం అవుతుంది. వైద్యులు ఛాతి ఎక్స్ రేను బ?ట్టి కూడా న్యుమోనియాను నిర్ధారిస్తారు. మ?నం ఏదైనా ఇన్ఫెక్ష?న్ కు గురి అయిన?ప్పుడు స?హ?జంగానే శ?రీరం జ్వ?రాన్ని అభివృద్ధి చేస్తుంది. చ?లి, జ్వ?రం అనేది సాధార?ణ ఇన్ఫెక్ష?న్ కు గుర్తులు. పిల్ల?ల శ?రీరం బ్యాక్టీరియా లేదా వైర?స్ ల?ను చంప?డానికి శ?రీర ఉష్ణోగ్ర?త?ను పెంచ?డం వ?ల్ల ఇది జ?రుగుతుంది. ఇన్ఫెక్ష?న్ ను స?మ?ర్థ?వంతంగా ఎదుర్కోవడానికి శ?రీరం అధిక ఉష్ణోగ్ర?త?ను చేరుకునే క్ర?మంలో చ?లి అభివృద్ధి అవుతుంది. చ?లితో అధిక జ్వ?రంతో బాధ?ప?డుతుంటే వారిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఉందని వారికి తక్షణ వైద్యం అవసరమని అర్థం.

### ఆక?లి ఉండదు..

ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు చలితో, జ్వరంతో బాధపడు తుంటే వారిలో బ్యాక్టీరియల్ న్యుమోనియా ఉందని అర్థం చేసుకోవాలి. అలాగే న్యుమోనియా ఉన్న పిల్లలల్లో అలసట, బలహీనత సర్వసాధారణం. ఇన్ఫెక్షన్ వల్ల పోరాడడం వల్ల శరీరం అలసిపోతుంది. వారి రోజువారీ కార్య?క?లాపాలు కూడా మంద?గిస్తాయి. చికిత్స అందిన త?రువాతే వారిలో శ?క్తి సామ?ర్థ్యాలు తిరిగి వ?స్తాయి. అదేవిధంగా న్యుమోనియా బారిన ప?డిన? పిల్ల?ల్లో ఆక?లి త?గ్గుతుంది. తిన?డానికి, తాగ?డానికి కూడా వారు నిరాక?రిస్తారు. ఇన్ఫెక్ష?న్ వల్ల, శ?రీరానికి ఆక్సిజ?న్ స?ర?ఫ?రా త?గ్గ?డం వ?ల్ల ఆక?లి త?గ్గుతుంది. న్యుమోనియాతో బాధ?ప?డే 60 శాతం మంది పిల్ల?ల్లో ఆకలిలేదని ఒక అధ్యయనంలో తేలింది. ఇక శరీరంలో ఆక్సిజన్ సరఫరా త?గ్గడం వ?ల్ల పెదవులు, గోర్లు నీలి రంగులోకి మార?తాయి. న్యుమోనియాను తెలియ?జేసే తీవ్ర?మైన ల?క్ష?ణాల్లో ఇది ఒక?టి. ఊపిరితిత్తుల్లో ద్రవం చేర?డం వ?ల్ల ఆక్సిజ?న్ స?ర?ఫ?రా త?గ్గుతుంది. దీంతో పెద?వులు, గోర్లు నీలంగా మార?తాయి. పిల్ల?ల్లో ఇటువంటి ల?క్ష?ణాలను గ?మ?నించిన వెంట?నే ఆసుప?త్రికి తీసుకెళ్లి తగిన చికిత్స అందించాలి. ఈ ల?క్షణాల?ను అస్స?లు నిర్ల?క్ష్యం చేయ?కూడదు. వీటిని నిర్ల?క్ష్యం చేయ?డం వ?ల్ల ప్రాణాల?కే

# విధాన వైకల్యాలలో భారత దౌత్యనీతి

భారత విదేశాంగ విధానం ఎవరి పర్యవేక్షణలో అమలు అవుతున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని స్ఫుటంగా వ్యక్తీకరించడంలో, గట్టిగా సమర్థించడంలో ప్రభావదాయక పాత్ర నిర్వహిస్తోన్న విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నది ఆ ప్రశ్నకు స్పష్టమైన సమాధానంగా కనిపిస్తోంది. అయితే సౌత్ బ్లాక్ (విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నెలవు) విధానాలను నిర్ణయిస్తున్నది, నిర్దేశిస్తున్నది ఎవరు అని జైశంకర్ సైతం ఆశ్చర్యపోక తప్పని పరిణామాలు సంభవిస్తున్న రోజులివి. బంగ్లాదేశ్?తో సంబంధాల విషయంలో నెలకొన్న దౌత్యపరమైన గందరగోళ పరిస్థితులే అందుకొక తాజా నిదర్శనం. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియాకు నివాళు లర్పించేందుకు జైశంకర్ 2025 డిసెంబర్ 31న ఢాకా వెళ్లారు. ఖలీదా మృతిపట్ల సంతాపం తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ఒక వ్యక్తిగత లేఖను ఆమె కుమారుడు తారిక్ రెహమాన్‌కు జైశంకర్ అందజేశారు. బంగ్లాదేశ్ భావి ప్రధాని అని అందరూ విశ్వసిస్తున్న తారిక్ రెహమాన్‌తో జైశంకర్ కరచాలనం చూస్తే, క్షీణించిన భారత్–బంగ్లాదేశ్? ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడే సూచనలు కనిపించాయి. ఇది జరిగిన రెండు రోజులకే బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తాను కాంట్రాక్ట్ తీసుకున్న క్రీడాకారుల జాబితా నుంచి తొలగించాలని ఇండియన్ ప్రీమియర్? లీగ్? (ఐపీఎల్?) ఫ్రాంచైజీ కోల్?కతా నైట్? రైడర్స్? (కేకేఆర్?)ను భారత్? క్రికెట్? నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశించింది. ఆ ప్రైవేట్? ఫ్రాంచైజీ మరో ఆలోచన చేయకుండా ఆ ఆదేశాన్ని శిరసావహించింది. దీనిపై బంగ్లాదేశ్? ప్రభుత్వం తీవ్రంగా ప్రతిస్పందించింది. ముస్తాఫిజుర్? రెహమాన్? తొలగింపునకు నిరసనగా తాము టీ 20 మ్యాచ్?లు భారత్?లో ఆడబోమని బంగ్లాదేశ్? క్రికెట్? బోర్డ్? ప్రకటించింది. సహజంగానే ఒక ప్రశ్న అనివార్యమవుతోంది: కేవలం 48 గంటల వ్యవధిలో––అత్యున్నత స్థాయి దౌత్య సమావేశం, ఒక క్రికెటర్?ను లక్ష్యంగా చేసుకున్న ఒక నిష్కారణ నిర్ణయం తీసుకోవడానికి మధ్య ఏమి జరిగింది? బంగ్లాదేశ్? ఆగ్రహపూరిత ప్రతిస్పందనను ప్రేరేపించింది ఏమిటి? చోటుచేసు కున్న మార్పుకు కారణమేమిటి? అంటే, హిందూత్వ తీవ్రవాదులు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారోద్యమమేనని చెప్పక తప్పదు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢాకాలో ఎటువంటి రాజీ లేకుండా కఠిన వైఖరితో వ్యవహరించాలని మోదీ ప్రభుత్వాన్ని ఈ హిందూత్వ శక్తులు గట్టిగా డిమాండ్? చేశాయి. కేకేఆర్?పై ఉత్తరప్రదేశ్?కు చెందిన బీజేపీ శాసనసభ్యుడు సంగీత్? సోమ్? తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేకించి దాని యజమాని, బాలీవుడ్? సూపర్?స్టార్? షారుఖ్? ఖాన్?ను తీవ్రంగా తప్పుపట్టారు. ముస్తాఫిజుర్? రెహమాన్?తో కాంట్రాక్టు కుదుర్చుకున్న షారుఖ్? ఖాన్?ను 'దేశ ద్రోహి' అని సంగీత్? సోమ్ ఆరోపించారు. అయితే కేకేఆర్?కు షారుఖ్? ఖాన్? ఒక్కడే యజమాని కాదని, ఇంకా ఇద్దరు యజమానులున్నారని, వారు బాలీవుడ్? నటి జూహీ చావ్లా, ఆమె భర్త జై మెహతా అనే విషయాన్ని సంగీత్? సోమ్? తెలివిగా విస్మరించారు. మీ పేరులో ఖాన్ అని ఉంటే చాలు హిందూత్వ తీవ్రవాదుల కోపావేశాలకు మీరు తప్పక లక్ష్యమవుతారు సుమా! సాధారణ సమయాల్లో వివేచనాయుతమైన ప్రభుత్వం హిందూత్వ తీవ్రవాదుల వీరాలాపాలను విస్మరించి ఉండేది. అయితే 'న్యూ' ఇండియాలో ఈ అప్రధాన హిందూత్వ శక్తులే 'ప్రధాన స్రవంతి'గా భాసిల్లుతున్నాయి! విషపూరిత మతతత్వ రాజకీయాలకు వత్తాసునిస్తున్న ప్రభుత్వం, తనకు సంపూర్ణ మద్దతుదారులు అయిన సామాజిక మాధ్యమాలలో చెలరేగిపోయే సంఘ్? పరివార్? శ్రేణుల డిమాండ్లను విస్మరించలేదు. మరి ఈ సామాజిక మాధ్యమాలలో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాలు విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేయడం ఒక అవాంఛనీయ పరిణామం. అది చాలా ప్రమాదకరమైనది. విదేశాంగ విధానానికి ప్రధాన బాధ్యులలో ఒకరైన విదేశాంగ మంత్రి స్వయంగా ఢాకా వెళ్లి బాధ్యతాయుత నాయకులు, అధికారులతో చర్చలు జరపడాన్ని పరిగణనలోకి తీసుకో వల్సిన విషయం కాదన్నట్టుగా బీజేపీ మద్దతుదారులు వ్యవహరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ ప్రయోజనాల కోసం, మొరటు రాజకీయాలతో సంబంధంలేని ఒక క్రికెటర్?తో సహా బంగ్లాదేశీయుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం సరైన విషయమేనా? రాజకీయాల నుంచి క్రీడా రంగాన్ని వేరు చేయాలి. నిజమే. ఇదొక సర్వసాధారణమైన వాదన. అయితే భారత ఉపఖండంలో క్రీడలు, మరీ ముఖ్యంగా క్రికెట్? భారతీయ 'సాఫ్ట్? పవర్?' (ఒక దేశ సంస్కృతి, రాజకీయాల, విదేశాంగ విధాన ప్రభావశీలత)కు స్పష్టమైన నిదర్శనంగా ఉన్నప్పుడు రాజకీయాల నుంచి క్రీడలను వేరు చేయడం అంత సులువు కాదు. ప్రపంచ క్రికెట్? వ్యవహారాలను, బీసీసీఐని నిర్దేశిస్తున్నది– అంతర్జాతీయ క్రికెట్? మండలి ఛైర్మన్?గా ఉన్న జై షా (కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు). క్రికెట్? జగత్తులో ఇప్పుడు ఆయనే మహా శక్తిమంతమైన వ్యక్తి. ఆసియా కప్? మ్యాచ్? ముగిసిన అనంతరం పాకిస్థానీ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు భారతీయ క్రికెటర్లు నిరాకరించడమైనా, బంగ్లాదేశ్? స్టార్? క్రికెటర్? కాంట్రాక్టు రద్దు చేయడమైనా భారతీయ క్రికెట్? అధిపతుల మాటే తుదిమాట అన్నది స్పష్టమయింది. క్రికెట్? ప్రపంచంలో తనకు లభించిన 'సూపర్? పవర్?' హోదాను భారత్? దుర్వినియోగం చేస్తోందని చెప్పి తీరాలి. భారత ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీ అలా వ్యవహరించడం గర్హనీయం. ముస్తాఫిజుర్? రెహమాన్?ను తొలగించాలన్న నిర్ణయం, ఐపీఎల్? బాధ్యులతో సంప్రదించిన తరువాత తీసుకున్నది కాదు. రాజకీయ నాయకత్వం తమకు జారీ చేసిన ఆదేశాన్ని ఎటువంటి ఆలోచన లేకుండా వెన్వెంటనే తీసుకున్నది అనడంలో సందేహం లేదు. ఇది, మళ్లీ మనలను అసలు ప్రశ్న వద్దకు తీసుకువస్తుంది: భారత విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తున్నది ఎవరు? అనుభవజ్ఞులైన దౌత్య అధికారులా? కేంద్ర హోం మంత్రి, బీజేపీ సంఘ్? పరివార్? శ్రేణులా? కెరీర్? దౌత్యవేత్తలు తమ విధుల నిర్వహణలో తరచూ క్లిష్ట పరిస్థితుల నెదుర్కోవడం కద్దు. అయితే ఓర్పు, నేర్పుతో వారు ఆ అననుకూలతలను అధిగమించి, విస్తృత వ్యూహాత్మక లక్ష్యాల పరిధిలో జాతీయ ప్రయోజనాలను కాపాడతారు. దౌత్యవేత్తలకు భిన్నంగా నాయకులు, వారి మద్దతుదారులు వ్యవహరిస్తారు. రాబోయే నెలల్లో అసోం, పశ్చిమ బెంగాల్?లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ దృష్ట్యా బంగ్లాదేశ్? వ్యతిరేక భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఓట్లను కైవసం చేసుకునే మార్గంగా వారు భావిస్తున్నారు. బంగ్లాదేశ్?లో హిందువులపై దాడులను వివేచనాయుతమైన దౌత్య విధానం తప్పక ఖండిస్తుంది. అయితే ఆ ఖండన మండనలు మీడియాలో పతాక శీర్షికలు కాకుండా సంయమనం పాటిస్తుంది. రాజకీయ పార్టీల నాయకులు అనుక్షణం వార్తల్లో ఉండేలా వ్యవహరిస్తారు. ఎన్నికలలో ప్రయోజనం పొందడమే లక్ష్యమైనప్పుడు అలా కాకుండా మరోలా వారు ఎందుకు వ్యవహరిస్తారు? పర్యవసానాల విషయం వారికి పట్టదు. ఢాకాతో స్నేహ వారధుల నిర్మాణానికి వారి వైఖరి తోడ్పడదు. పైగా మన పట్ల అపనమ్మకాన్ని పెంపొందిస్తుంది. ఆగ్రహాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే క్లిష్టమైన పరిస్థితులను మరింత సంక్లిష్టం చేస్తుంది. బంగ్లాదేశ్?లోని ఇస్లామిక్? ఛాందసవాదులు మరింత తెంపరితనంతో వ్యవహరించేలా ప్రోద్బలిస్తుంది. క్రికెట్? ఆడేందుకు భారత్?కు రాకుండా, తమకు 'భద్ర'మైన మరో పొరుగుదేశం శ్రీలంకలో ఆడేందుకే బంగ్లాదేశ్? నిర్ణయం తీసుకున్న పక్షంలో అది మనకు ఎంతగా ఇబ్బంది కలిగిస్తుందో ఊహించండి. విదేశీ వ్యవహారాలలో పరిమిత ప్రయో జనాలకే ప్రాధాన్యమిస్తూ, తాత్కాలిక ప్రాతిపదికన తీసుకొంటున్న విధానపరమైన నిర్ణయాలు మనకు ప్రతికూలంగా పర్యవసిస్తున్నాయనే దానికి బంగ్లాదేశ్?తో బెడిసిన సంబంధాలు మాత్రమే ఏకైక నిదర్శనం కాదు. 2024లో మాల్దీవులతోనూ ఇలాంటి పరిస్థితే వాటిల్లింది. పూర్తిగా నివారించదగిన పొట్లాటే అయినప్పటికీ, ఇరువైపులా కలహశీల ట్వీట్ల వెల్లువకు కారణమయింది. అంతిమంగా మన దౌత్య దురంధరులు వివేకవంతమైన నిర్ణయాలు తీసుకోవడంతో ఆ దౌత్య వివాదం ముగిసిపోయింది. గత ఏడాది మోదీ ప్రభుత్వం ఆపరేషన్? సిందూర్? సందర్భంగా విమానాశ్రయాల వ్యవహారాలకు సంబంధించి టర్కిష్? సంస్థ నొకదానికి భద్రతాపరమైన అనుమతులను ఉపసంహరించుకున్నది. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం అనివార్యమయిందని మోదీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. గత వేసవిలో వాటిల్లిన యుద్ధంలో భారత్?కు వ్యతిరేకంగా పాకిస్థాన్?కు అంకారా మద్దతునిచ్చిందనే నెపంతో టర్కిష్? సంస్థకు అనుమతులను రద్దు చేశారు. ఇది ఉన్నపాటున తీసుకున్న నిర్ణయం. మన విదేశాంగ విధానం మరింత అర్థవంతమైనది అయివుంటే అంకారాతో దౌత్య ఘర్షణను నివారించి ఉండేది. 2020లో గల్వాన్? ఘర్షణలు చోటుచేసుకున్న వెన్వెంటనే బీజింగ్?కు వ్యతిరేకంగా న్యూఢిల్లీ చేపట్టిన చర్యలు సామాజిక మాధ్యమాల (బాధ్యతారహిత) యోధులు మన విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేసిన తీరుకు స్పష్టమైన నిదర్శనమనడంలో సందేహం లేదు. గల్వాన్? ఘర్షణల కారణంగా టిక్?––టాక్?పై నిషేధం విధించారు. చైనా సరుకులను బాయ్?కాట్? చేయాలని సంఘ్? పరివార్? శ్రేణులు పదే పదే డిమాండ్? చేశాయి. సరిహద్దుల్లో ఘర్షణలు మరింతగా పెచ్చరిల్లి పోయేలా మోదీ సర్కార్? తక్షణమే తగు చర్యలు చేపట్టాలనీ డిమాండ్? చేశాయి. ఆ చర్యలు ఎంతగా తీసుకున్నా విస్తరణవాద ఉన్మాదంలో ఉన్న చైనాను అవి ఎంతమాత్రం నిరోధించేవి కానే కావు. ఐదు సంవత్సరాల అనంతరం భారత పర్యటనకు వచ్చిన చైనా కమ్యూనిస్ట్? పార్టీ ప్రతినిధి బృందానికి బీజేపీ–– ఆరెస్సెస్? నాయకత్వం ఆతిథ్యమిచ్చింది. మరి బీజింగ్? రాజకీయ శ్రేణులతో కాంగ్రెస్? పార్టీ చర్చలకు పూనుకున్నప్పుడు–– జాతీయ ప్రయోజనాలను కాంగ్రెస్? పూర్తిగా ఉపేక్షిస్తోందని బీజేపీ శ్రేణులు గొంతులు చించుకున్నాయి, గుండెలు బాదుకున్నాయి. ఇప్పుడు తామే చైనా కమ్యూనిస్టులకు ఆతిథ్యమివ్వడం ఒక యథావిధి కార్యక్రమమని అంటున్నాయి. ఎంత నయవంచన!

# ఇలా..యుద్ధాలతో నశిస్తామా..


యుద్ధాలు లేకపోతే, ఉద్రిక్తతలు అంతరిస్తే ప్రపంచం ఎంతో అందంగా మారిపోతుంది, ఆర్థికంగా కళకళలాడుతుంది. ప్రపంచ జీడీపీ ఒక్కసారిగా అయిదు శాతం వరకూ ఎగబాకుతుంది. 2021లో చేసిన ఒక అధ్యయనం ప్రకారం యుద్ధాలు, ఘర్షణలే లేకపోతే– కృత్రిమ మేధ (ఏఐ), బయోటెక్నాలజీ, ఇంధన రంగాలు చాలా ఏళ్లక్రితమే మానవా ళికి అందుబాటులోకొచ్చేవి. ఆకలి, అనారోగ్యం, దారిద్ర్యం అంతమ య్యేవి. మానవజాతి ఇంకా ఎంతో ప్రగతి సాధించి, ఆనందదాయక ప్రపంచం ఏర్పడి ఉండేది. చరిత్రలో నమోదైన తొలి రాజ్య విస్తరణ యుద్ధం క్రీస్తు పూర్వం 336––323 మధ్య జరిగింది. వ్యూహం, ఎత్తుగడల్లో ఆరితేరిన అలెగ్జాండర్? సాగించిన యుద్ధమది. అతడిని గ్రీకువీరుడిగా, జగజ్జేతగా నిలబెట్టడా నికి ఆ యుద్ధం తోడ్పడి ఉండొచ్చు గానీ, అందులో మరణించిన సైనికులు, ప్రజల సంఖ్య లక్షల్లో ఉండవచ్చని అంటారు. ఇక దానివల్ల వచ్చిపడిన కరువు కాటకాలు, అంటువ్యాధుల సంగతి చెప్పనవసరం లేదు. ప్రపంచ జనాభా అప్పటికి దాదాపు 10 కోట్లకు మించదు. చాలా సమాజాలు ఈ యుద్ధం తర్వాత నిర్మానుష్యంగా మారడం లేదా బానిసలుగా పరాయి దేశాలకు పోవడం జరిగాయంటే జన నష్టం ఎంతగా జరిగి ఉంటుందో ఊహించు కోవచ్చు. అటుతర్వాత ప్రపంచవ్యా ప్తంగా జరిగిన అనేకానేక యుద్ధాలు, వాటి పర్యవసానాలు లక్షలమంది ఉసురుతీశాయి. ఆధునిక ప్రపంచానికి పూర్వదశలో 1618–– 1648 మధ్య యూరప్?లో మూడు దశాబ్దాలపాటు సాగిన నిరంతరాయ యుద్ధాలు దాదాపు 80 లక్షల మందిని బలిగొన్నాయి. ఇందులో ఆ యుద్ధాలు తెచ్చిన కరువు, వ్యాధుల కారణంగా అకాల మరణం చెందిన వారు కూడా ఉన్నారు. అప్పటికి ప్రపంచ జనాభా దాదాపు 60 కోట్లు. ఇక ఇరవయ్యో శతాబ్దానికి వస్తే–– యుద్ధతంత్రం, మారణాయుధాల విన్యాసం కొత్త పోకడలు పోయాయి. మొదటి ప్రపంచయుద్ధ సమయానికి ప్రపంచ జనాభా 200 కోట్లయితే, ఆ యుద్ధంలో దాదాపు 2 కోట్లమంది మరణించారు. రెండో ప్రపంచ యుద్ధం వల్ల సాగిన నరమేధం తోపాటు అది సృష్టించిన కరువు కాటకాలు, విరుచుకుపడిన వ్యాధుల వల్ల మృతి చెందినవారి సంఖ్య 8.5 కోట్లు! ఇది చరిత్రలో నమోదైన అతిపెద్ద ఉత్పాతం. ప్రస్తుతం సాగుతున్న రష్యా––ఉక్రెయిన్? యుద్ధంలో ఇప్పటికే లక్షలాది మంది మరణించారు. గాజాలో ఇజ్రాయెల్? జన హననం, ఇతరేతర యుద్ధాలు ఈ సంఖ్యను మరిన్ని లక్షలకు పెంచాయి. వరుస యుద్ధాలు, ఘర్షణలు మానవ జీవితాన్ని ఇక్కట్లపాలు చేస్తూ, కోలుకోలేని నష్టాలు కలగజేస్తు న్నాయి. సాధించుకున్న అభివృద్ధినంతా నీరుగారుస్తూ దశాబ్దాలూ, శతాబ్దాలూ వెనక్కి తీసుకెళ్తున్నాయి. చరిత్ర నేర్పిన గుణపాఠాలు ఈ పరీక్షా సమయంలో సమష్టితత్వాన్ని బోధిస్తున్నాయి. యుద్ధాల పర్యవసానంగా కలిగే నష్టాలను కనిష్ఠ స్థాయిలో ఉంచాలని, ప్రపంచ పౌరుల రక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరుతున్నాయి. విని, జీవితాలను నిలబెట్టుకోవడమా విస్మరించి నశించిపోవడమా అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. ధరిత్రి చరిత్రలో ఇంతవరకూ అయిదుసార్లు జీవుల సమూల నిర్మూలనలు జరిగాయంటారు. వాటిని 'బిగ్? ఫైవ్?'గా పిలుస్తారు. తొలిసారి 44.4 కోట్ల సంవత్సరాల క్రితం, ఆ తర్వాత 36 కోట్ల సంవత్సరాల క్రితం, ఆ తర్వాత 25 కోట్ల సంవత్సరాల క్రితం, దరిమిలా 20 కోట్ల సంవత్సరాల క్రితం, మరలా 6.6 కోట్ల సంవత్సరాల క్రితం డైనోసార్ల వంటి అభివృద్ధి చెందిన జీవులు సమూలంగా అంతరించాయని ఆ సిద్ధాంతం చెబుతోంది.



## బాలీవుడ్ బాట పట్టిన మీనాక్షి

హిట్ 2, లక్కీభాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, అనగనగా ఒక రాజు చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన మీనాక్షి చౌదరి బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. అక్షయ్‌కుమార్ కథానాయకుడిగా రాజ్ శాండిల్య దర్శకత్వంలో రూపొందుతోన్న 'భాగమ్ భాగ్ 2'లో ఈ ముద్దుగుమ్మ కథానాయికగా ఎంపికైంది. గతంలో వచ్చిన సూపర్‌హిట్ కామెడీ మూవీ 'భాగమ్ భాగ్'కు ఈ సినిమా సీక్వెల్ కావటం విశేషం. తొలి భాగం తరహాలోనే పక్కా కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనున్నదని, మీనాక్షి కెరీర్‌లో ఓ మైలురాయిగా ఈ సినిమా నిలువనున్నదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ నెలలోనే షూటింగ్ ప్రారంభించి, ఈ ఏడాది చివరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. మనోజ్ బాజ్‌పాయ్, అయేషాఖాన్ ఇందులో కీలక పాత్రధారులు.

## 'కల్కి 2'కు సర్వం సిద్ధం?



'కల్కి 2898ఏడీ' చిత్రం పానిండియా స్థాయిలో సృష్టించిన సంచలనం ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు పన్నెండొందల కోట్లు వసూలు చేసి ప్రభాస్ స్టామినా ఏంటో మరోసారి రుజువు చేసిందీ సినిమా. ఇప్పటివరకూ వచ్చిన ఫ్రాంచైజీల్లో తొలి పార్ట్‌కు ఇంత వసూళ్లు రావడం 'కల్కి 2898ఏడీ' విషయంలోనే జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ పార్ట్ కోసం ఆడియన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సెకండ్ పార్ట్‌కు సంబంధించిన కొంత ఫుటేజ్ ఇప్పటికే సిద్ధంగా ఉందని, మిగతా షూటింగ్‌కు ఎక్కువ సమయం పట్టదని గతంలో మేకర్స్ ప్రకటించారు. మరి ప్రభాసేమో ఫౌజీ, స్పిరిట్ షూటింగుల్లో బిజీగా ఉన్నారు. అందుకేనేమో.. అమితాబ్‌తో షూటింగ్ మొదలుపెట్టబోతున్నారు 'కల్కి 2' యూనిట్. ఇది నిజంగా డార్లింగ్ అభిమానులకు శుభవార్తే. ప్రస్తుతం 'కల్కి 2' పనిమీద బిగ్‌బీ హైదరాబాద్‌లోనే ఉన్నారు. త్వరలోనే ఆయన మళ్లీ అశ్వత్థామగా మారబోతున్నారు. ఇంకొన్ని రోజుల్లోనే షూటింగ్ మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ లేని సీక్వెన్స్‌ని షూట్ చేస్తారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది.



## ఇండో అమెరికన్ మూవీలో..

వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా దూసుకుపోతున్నది బెంగళూరు భామ ప్రియమణి. 'ఫ్యామిలీమ్యాన్' సిరీస్ బాలీవుడ్‌లోనూ ప్రియమణికి మంచిపేరు తెచ్చిపెట్టింది. ఆమె కీలక పాత్ర పోషించిన విజయ్ 'జననాయగన్' చిత్రం త్వరలో విడుదల కానున్నది. ఇదిలావుంటే.. అత్యంత భారీ స్థాయిలో నిర్మించనున్న ఓ ఇండో అమెరికన్ ప్రాజెక్ట్ కోసం ఓ ప్రముఖ హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఇటీవలే ప్రియమణిని సంప్రదించారు. అందులోని కీలక పాత్రకోసం ప్రియమణిని ఎంపిక చేసుకున్నారు. హర్ష్ మహాదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం.. ఇండో అమెరికన్ సంస్కృతుల నేపథ్యంలో ఒక వలస కుటుంబం కొనసాగించే సున్నితమైన భావోద్వేగ ప్రయాణమని తెలుస్తున్నది. ప్రముఖ బాలీవుడ్ నటుడు మోహిత్ రైనా ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సివుంది.

## ఓ హింసాత్మక ప్రపంచం



ఈ ఏడాది ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఒకటి. 'కేజీఎఫ్'ఫేం యష్ కథానాయకుడిగా నటిస్తూ వెంకట్ కె.నారాయణతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకురాలు. కియారా అద్వానీ, నయనతార, రుక్మిణీవసంత్ కథానాయికలు. హ్యూమా ఖురేషి, తారా సుతారియా కీలక పాత్రధారులు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అలాగే సినిమాపై అంచనాలను కూడా పెంచింది. తాజాగా శుక్రవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఓ కొత్త హింసాత్మక ప్రపంచాన్ని ఈ టీజర్ ఆవిష్కరించింది. సర్కస్ వాతావరణం, తూర్పు ఆసియా శైలిని గుర్తు చేసే ప్రపంచం ఇలా వివిధ కాలాల్లో కథ ప్రయాణిస్తున్నట్టు టీజర్ చెబుతున్నది. ఇందులో యాక్షన్ సన్నివేశాల్లో హింస ఎక్కువగా కనిపిస్తున్నా.. అంతర్గతంగా ఏదో లోతైన భావాన్ని ఆ హింస ఆవిష్కరిస్తున్నది. టేకింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ, నటీనటుల శక్తివంతమైన నటన ఈ టీజర్‌కు హైలైట్స్. ఇందులో హీరో యష్ ఓ విపత్తులా కనిపిస్తున్నాడు. రూపం, లోతైన హావభావాలు పాత్రలోని తీవ్రతను, ఉద్వేగాన్ని తెలియజేస్తున్నాయి. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో ఈ సినిమా విడుదల కానున్నది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103